ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 09, ఏప్రిల్ 2026 16 పేజీలు



2వ పేజీలో....

## పూజించే గోమాతకు పంచాయతీ శవపేటికలా మారిన

# బందెల దొడ్డి!

- బతికుండగానే ఆకలితో చావు.. చనిపోయాక కూడా గౌరవం లేదు!
- గడ్డి పెట్టలేని పాలకులు.. ధర్మం మాట్లాడే హక్కు ఉందా?
- చెత్త కవర్లు తిని చనిపోయిన గోమాత - ఇది నాగరిక సమాజమా?
- ఒకప్పుడు రక్షణ కేంద్రం.. ఇప్పుడు మరణ కూపం!
- నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు పోతే.. బాధ్యులు ఎవరు?
- గోమాతకు నీరు కూడా దక్కని స్థితి - పంచాయతీ వైఫల్యం బహిర్గతం!
- హిందూ సంప్రదాయం ఎక్క? గౌరవం ఎక్కడ?
- పత్రికల్లో వచ్చినా మారని పరిస్థితి - వ్యవస్థ పతనం!
- మూగజీవి కన్నీళ్లు.. గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లజ్జతకు సాక్ష్యం

**భద్రాచలం, ప్రభాతవార్త**

ఆధ్యాత్మిక క్షేత్రంగా పేరొందిన భద్రాద్రి నేలపై హృదయ విదారక ఘటన వెలుగుచూసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని బర్రెల దొడ్డిలో గోమాత దయనీయ మరణం స్థానికులను కన్నీరు పెట్టించింది. తినడానికి గడ్డి, తాగడానికి నీరు లేక అల్లాడిన ఆవులు చివరకు చెత్త కాగితాలు, ప్లాస్టిక్ మైకా కవర్లనే ఆహారంగా మింగి ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది.పంచాయతీ నిర్లక్ష్యమే కారణమా?స్థానికుల ఆరోపణల ప్రకారం, బందెల దొడ్డిలో ఉంచిన పశువులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో పంచాయతీ సిబ్బంది ఘోర నిర్లక్ష్యం ప్రదర్శించారు. గడ్డి, నీరు అందక ఆకలితో అలమటించిన గోమాత చెత్త కవర్లను తిని ఉదయం ప్రాణాలు విడిచింది. ఈ ఘటన పట్టణ

### ప్రజా పందా రాష్ట్ర కార్యదర్శి రంగారావుకు

# ఎన్ఐఏ నోటీసు జారీ..

**ఆందోళన వ్యక్తం చేస్తున్న మాస్ లైన్ పార్టీ శ్రేణులు**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద రాష్ట్ర కార్యదర్శి ,కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి పోటు రంగారావుకు జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ నోటీ జారీ చేసింది .పోటు రంగారావు పై దేశద్రోహం ,ఉపకేసు ఉందని ఈనెల 22వ తేదీన ఉదయం 10 గంటలకు హైదరాబాదులోని ఎన్ ఐ ఏ కార్యాలయంలో జరిగే విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులో ఎన్ఐఏ అధికారులు పేర్కొన్నారు .దీంతో రాష్ట్రవ్యాప్తంగా సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీకి చెందిన కార్యకర్తలు నాయకులు సానుభూతి పరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .కేంద్ర ప్రభుత్వం

2లో

**పోటు రంగారావు మీద పెట్టిన దేశద్రోహం కేసును వెంటనే ఎత్తివేయాలి**

ప్రజాపంథా పార్టీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకుల డిమాండ్



# పూజించే గోమాతకు పంచాయతీ 'శవపేటిక'లా మారిన బందెల దొడ్డి!





### మొదటి పేజీ తరువాయి..

ప్రజలతో పాటు జంతు ప్రేమికులను తీవ్రంగా కలచివేసింది. ఇది మొదటిసారి కాదు..ఇదే బందెల దొడ్డిలో గతంలో కూడా ఇలాంటి సంఘటన చోటుచేసుకున్నట్లు స్థానికులు గుర్తుచేస్తున్నారు. అప్పట్లో కూడా పశువులు చెత్త క్యారీ బ్యాగులు తినడం అలవాటు పడటంతో ఒక ఆవు మృతి చెందింది. ఆ ఘటనపై వార్తలు వచ్చిన తరువాత సమస్యను పరిష్కరించకుండా పశువులను బయటకు వదిలేయడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జీవితంలో గౌరవం లేక.. మరణంలోనూ నిర్లక్ష్యం! బతికున్నప్పుడు గడ్డి కూడా అందని గోమాతకు మరణానంతరం కనీస గౌరవం కూడా దక్కలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హిందూ సంప్రదాయంలో పూజించబడే మూగజీవి ఇలాంటి దుస్థితికి గురవడం సమాజపు నిర్లక్ష్యానికి నిదర్శనమని ధార్మిక వర్గాలు మండిపడుతున్నాయి. కఠిన చర్యలు తీసుకోవాలి!ఈ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ ధార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. పశువుల సంరక్షణపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టమవుతోంది. మానవత్వం ఎక్క?ఆధ్యాత్మిక విలువలు, ధార్మిక విశ్వాసాలు గొప్పగా చెప్పుకునే సమాజంలో, గోమాత ఆకలితో ప్లాస్టిక్ తిని చనిపోవడం మనిషి మనసును ప్రశ్నిస్తోంది. గౌరవం లేని చోట జీవం కూడా విలువ కోల్పోతుందనే చేదు నిజాన్ని ఈ ఘటన మళ్లీ గుర్తు చేసింది.

# పోటు రంగారావు మీద పెట్టిన దేశద్రోహం కేసును వెంటనే ఎత్తివేయాలి

### 50 ఏళ్ల నుండి విప్లవోద్యమం లో పని చేస్తున్న రంగారావు... చట్టబద్ధంగా పనిచేస్తున్న ప్రజాపంథా పార్టీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకుల డిమాండ్




ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్తవార్త

సిపిఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి అయిన పోటు రంగారావు మీద కేంద్ర ప్రభుత్వం, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎన్ఐఏ పెట్టిన దేశద్రోహం, ఉప, తదితర కుట్ర కేసులను వెంటనే ఎత్తివేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ నాయకులు కేజీ రామచందర్, కే రమ, కే రంగారెడ్డి, మాజీ ఇల్లందు ఎమ్మెల్యే,పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య తదితరులు డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ప్రెస్మీట్లో వారు పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద ప్రజల మీద మోపుతున్న దేశద్రోహం, కుట్ర కేసులను, ప్రశ్నించి, వ్యతిరేకిస్తున్నందుకు, నిరసన తెలియపరచినందుకు సహించలేక బంధించుటకు ప్రభుత్వం అనేక రకాలుగా వేధింపులకు గురి చేస్తుందని వారు విమర్శించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చట్టబద్ధంగా బహిరంగ కార్యకలాపాలను నిర్వహిస్తూ, ప్రజా సమస్యల మీద పోరాడుతున్నదని, పాలకవర్గాలు పెట్టుబడిదారీ వర్గాలు ప్రజలను దోపిడీ చేస్తున్న తీరుతేన్ను లను ప్రజలకు వివరించి చైతన్య పరుస్తున్నందుకు తప్పుడు కేసులను బనాయించి జైలలో బంధించటానికి పూనుకున్న దని వారి విమర్శించారు. ప్రొఫెసర్ సాయిబాబా, జేఎన్యు యూనివర్సిటీ నాయకుడు ఉమర్ ఖలీదు, హర గోపాల్, విమలక్క తదితరుల మీద కూడా తీవ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం దేశద్రోహం కేసులను మోపిందనీ బెదిరి పాలకవర్గాలు వాటినే ఎత్తివేసిందని వారు తెలిపారు.

అప్రాసులో ఒక బాలిక మీద అత్యాచారం జరిపితే న్యూస్ ని కవర్ చేయడానికి వెళ్లిన కప్పని మీద కూడా ఉప కేసు మోపి జైల్లో బంధించిందని ఈ చర్య అప్రజాస్వామికమైనదని వారు విమర్శించారు. పోటు రంగారావు 50 సంవత్సరాల నుండి విప్లవోద్యమంలో, పి డి ఎస్ యు, పి వై ఎల్ వంటి విద్యార్థి యువజన సంఘాలలో సిపిఐ ఎంఎల్ ప్రజా పందాలంటే విప్లవ పార్టీలలో సుదీర్ఘకాలం పోరాటాలలో పాల్గొన్నారు తెలియపరిచారు అందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యల మీద పోరాడుతున్నందుకు కట్టడి చేయటానికి తప్పుడు ఆరోపణలు చేసి కుట్ర కేసులు బనాయిస్తుందని, ఇది ఇది దోపిడీ పాలకవర్గాలకు నచ్చటం లేదని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం బనాయించిన దేశద్రోహం ఉపలాంటి కుట్టపూరితమైన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ ప్రెస్ మీట్ లో పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కే సూర్యం ఎస్ఎల్ పద్మ, సదానందం ఎం కృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులుగుర్రం అచ్చయ్య, సీ వై పుల్లయ్య, ఆవుల అశోక్, జిరామయ్య, పార్టీ జిల్లా నాయకులు మలీదు నాగేశ్వరరావు, కమ్మ కోమటి నాగేశ్వరరావు,టి ఝాన్సీ, ఎన్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పందా రాష్ట్ర కార్యదర్శి రంగారావుకు ఎన్ఐఏ నోటీసు జారీ..

### మొదటి పేజీ తరువాయి..

అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న పోటు రంగారావు పై ఉప దేశద్రోహం లాంటి కేసులను నమోదు చేయడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు చట్టబద్ధంగా పనిచేస్తున్న పార్టీలో ఇలాంటి కేసులు కు భయపడేది లేదని 50 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో పోటు రంగారావు అనేక కేసులు ఎదుర్కొన్నాడని ఆ పార్టీ కార్యకర్తలు పేర్కొంటున్నారు సి ఆర్ పి సి లోని 160 సెక్షన్ కింద నోటీస్ జారీచేసిన ఎన్ ఐ ఏ అధికారులు గత నవంబర్ 20వ తేదీన హైదరాబాద్ ఎన్ ఐ ఏ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదైన ప్రకారం బిఎస్ఎన్ఎల్ చట్టంలోని సెక్షన్ 152 యుఏపి యాక్టివ్ లోని సెక్షన్ 13 39 కింద కేసు నమోదు అయిందని నోటీసులో పేర్కొన్నారు

## గోదావరి పుష్కరాల నాటికి... తొలి దశ ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### ఆదేశించిన ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:



మూడు దశలలో చేపట్టనున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా మొదటి దశ పనులను గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేసే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఆదేశించారు. ఆలయ అభివృద్ధి పనుల పురోగతిపై దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆర్కిటెక్ట్ కృష్ణమూర్తి కలిసి ఆమె బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, దేవస్థానం ఈవో దామోదర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులను చేపడుతోందని తెలిపారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేసి, వచ్చే వారంలోనే నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల ప్రారంభానికి ముందు నిత్యకళ్యాణ మండపం, దాసాంజనేయస్వామి మండపం, చిత్రకూట మండపం, దేవస్థానం కార్యాలయం, తూర్పు ప్రసాద కౌంటర్లు, మ్యూజియం, అద్దాల మండపం వంటి నిర్మాణాలను తొలగించాల్సి ఉండటంతో పాటు, ఆలయ నిత్య కార్యక్రమాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ భవనాల ఏర్పాటును వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. పనులకు అవసరమైన టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, నిర్దేశిత కాలవ్యవధిలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధి పనులతో పాటు గోదావరి పుష్కరాల నిర్వహణకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చుతూ, పుష్కర ఘాట్ల నిర్మాణం వంటి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... దేవస్థానం ఆలయ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తామని, ఇందుకోసం ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమిస్తామని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ... పనుల అమలులో ఎటువంటి ఆలస్యానికి తావు లేకుండా వేగవంతంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనుల పురోగతిలో ఎక్కడైనా ఆలస్యం తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. అదేవిధంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకొని, పనులను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో ఆర్ అండ్ బి ఈ ఈ నాగేశ్వరావు, దేవస్థానం డి ఈ రవీంద్రనాథ్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి లో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక పర్యటన

## హాస్టల్ లో నిర్వహిస్తున్న పనులు తనిఖీ

కామేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:



ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ మండల కేంద్రమైన కామేపల్లి లో బుధ వారం ఆకస్మికంగా పర్యటించారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వసతి గృహం లో నిర్వహిస్తున్న పనులను తనిఖీ చేశా రు.ఈ సందర్భంగా పలు సలహాలు,సూ చనలు సిబ్బందికి చేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో జి.రవీందర్, పి ఆర్ ఏ ఈ నునావత్ అశోక్, పంచాయతీ కార్యదర్శి నరసింహ, మాజీ సర్పంచ్ అజ్మీర హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శత జయంతి ఉత్సవాల కవి సమ్మేళనం లో కొత్తపల్లి కృష్ణారావు

కామేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:

వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా పరిషత్ సమావేశ మంది రంలో కీర్తి శేషులు మండలి వేంకట కృష్ణా రావు శతజయంతి ఉత్స వాల్లో భాగంగాబుధవారం కవి సమ్మేళనం నిర్వహించా రు.ఈ సభకు ప్రత్యేక ఆహ్వానితులుగా అవనిగడ్డ శాసన సభ్యుడు వేంకట కృష్ణా రావు కుమారుడు మండలి బుద్ద ప్రసాద్, కృష్ణా జిల్లా రచయితల



సంఘం ప్రధాన కార్యదర్శి జీవి పూర్ణచందు,గౌరవ అధ్య క్షుడు గుత్తికొండ సుబ్బారావు హాజరయ్యా రు.కవులు యుద్ధం దాని పర్యవసానం మీద మండలి వేంకట కృష్ణారావు మీద కవితలను వినిపించారు.వికాస వేదిక సాహిత్య సంస్థ అధ్యక్షుడు సాధనాల వేంక ట స్వామి నాయుడు అధ్యక్షతన ఈ సభా కార్యక్రమం జరిగింది.ప్రధాన కార్యదర్శి లె నిన్ శ్రీనివాస్,బుక్కా సత్యనారాయణ బు ద్ధప్రసాద్ ను ఘనంగా సన్మానించడం జరిగింది.వికాస వేదిక అధికార ప్రతినిధి కొత్తపల్లి కృష్ణారావు " ఆయన ఓ నిష్క ళంక ప్రజా సేవకుడు" అన్న కవిత మం డలి వేంకట కృష్ణారావు పై తమ కవిత ను వినిపించారు.

# కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం సస్పెన్షన్

కామేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:

కామేపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్ర మ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపా ధ్యాయుడిని ఐటీడీఏ అధికారులు సస్పెం డ్ చేసినట్లు బుధవారం తెలిసింది.పాఠ శాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలుహెచ్ఎం పై సంబంధిత ఉన్నతాధికారుల కు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపి న అధికారులు అతనిని సస్పెండ్ చేస్తూఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.పలు ఆరోపణలు చేస్తూ ఉపాధ్యాయురా లు హెచ్ఎం పై లి ఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో అతనిపై సస్పెన్షన్ వేటు వేసినట్లు సమాచారం.ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ అయినట్లు తెలిసింది

# తల్లాడలో పట్టపగలు చోరీ

## ఐదున్నర తులాల బంగారం, రూ. 30 వేల నగదు, పట్టీలు చోరి

తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త

తల్లాడ పట్టణంలోని గొల్లగూడెం వెళ్ళే రహదారిలో ఒక ఇంట్లో పట్టపగలే దొంగలు ఐదున్నర తులాల బంగారం, రూ. 30 వేల నగదు, 25 తులాల



వెండి పట్టీలను దొంగలు ఇంట్లో తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డ సంఘటన సంచలనం కలిగించింది. తల్లాడ పోలీస్‌స్టేషన్‌కు కిలో మీటర్ దూరంలో షేక్ జమాల్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు బీరువా తాళం పగలగొట్టి నగదు, బంగారం, వెండి పట్టీలు చోరికి పాల్పడ్డారు. జమాల్ కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తుండగా తల్లి రోజు వారి కూలీ పనిచేసుకుంటూ కాలం గడుపుతోంది. ఈ విషయం చుట్టు పక్కల వారికి తెలియడంతో ఒక్కసారే ఖంగు తిన్నారు. విషయం తెలిసిన వెంటనే తల్లాడ ఎస్సై బి. వెంకటేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్లో అగ్ని ప్రమాదం

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 8:

మండల కేంద్రంలోని జూలూరుపాడు విద్యుత్ సబ్ స్టేషన్ లో బుధవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగింది. ఎండాకాలం కావడంతో వాతావరణంలో ఉష్ణోగ్రత పెరగటం, ఇదే సమయంలో సబ్ స్టేషన్ లోని గుండెపుడి ఫీడర్ విద్యుత్ సరఫరా ట్రిప్ కావడంతో నిప్పు రవ్వలు కింద పడ్డాయి. ఆ ప్రాంతంలో ఎండిన చెట్లు ఉండటంతో ఒక్కసా రిగా



మంటలు వ్యాప్తి చెందాయి. సబ్ స్టేషన్ సిబ్బంది, స్థానికులు మంట లను ఆర్పే ప్రయత్నం చేశారు. ఇంతలోనే సమాచారం అందుకున్న కొత్తగూ డెం అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలాన్ని చేరుకుని మంటలను ఆర్పివేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మధిర ఏప్రిల్ 8 ప్రభాతవార్త

బుధవారం మండల పరిధిలోని ని దానపురం క్రాస్ రోడ్ వద్దట్రాక్టర్ ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాద ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ మాటూరుపేట గ్రామానికి చెందిన శీలం శంకర్ రెడ్డి అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద సమాచారాన్ని తెలుసుకున్న మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ  మ్మ భార్గవి సంఘటన స్థలానికి చేరుకొని నిర్వహించి మృతుడు శంకర్ రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు



చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

# నేరాలు-దారుణాలు

# నకిలీ బంగారు ఆభరణాల కేసులో మరొకరి అరెస్ట్

ఏన్కూరు,ఏప్రిల్ 08, ప్రభాత వార్త :

నకిలీ బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి 9.లక్షలకు పైగా బ్యాంకు రుణాలు పొందిన ముగ్గురు వ్యక్తులను ఇప్పటికే అరెస్టు కాగా పరారీలో ఉన్న ఏ.2 శ్రీ పాధి మోనిక ను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ బుధవారం అరెస్ట్ చేశా రు.ఖమ్మం జిల్లా మండల కేంద్రమైన ఏన్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తె లంగాణ గ్రామీణ బ్యాంక్..ఏన్కూరు శాఖలో 2024 సంవత్స రంలో జరిగిన గోల్డ్ లోన్ మోసం కేసులో నిందితురాలు శ్రీపాది మోనిక ను అదుపులోకి తీ సుకుని అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపారు. ఇప్పటికే ఈ కేసులో నిందితులు శ్రీపాది సతీష్ (ఏ.1)..రామచంద్రోజు జయమ్మ (ఏ.3)..రామచంద్రోజు నరేష్ (ఏ.4)లను




అరెస్ట్ చేసి రిమాండ్ చేయడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ కేసులో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఏన్కూర్ శాఖ బ్రాంచ్ మేనేజర్ శ్రీ కె.వి. ప్రశాంత్ రెడ్డి ఫిర్యాదు ఇవ్వగా.. వెంటనే కేసు నమోదు చేసి వేగవంతంగా దర్యాప్తు చేపట్టడం జరిగిందని..దర్యాప్తులో భాగంగా.. బ్యాంక్ గోల్డ్ అప్రైజర్ శ్రీపాది సతీష్ (ఏ.1) తన భార్య శ్రీపాది మోనిక (ఏ.2)..సతీష్ అత్త రామచం ద్రోజు జయమ్మ (ఏ.3)..సతీష్ బావమరిది శ్రీ రామచంద్రోజు నరేష్ (ఏ.4)లతో కలిసి సుమారు 242.25 గ్రాముల నకిలీ బంగారు ఆభరణాలను అసలైనవి గా చూపించి మొత్తం రూ.9 లక్షల 53 వేలు గోల్డ్ లోన్లు పొందినట్లు విచారణ లో నిర్ధారించారు.లోన్లు చెల్లించకపోవడంతో ఖాతాలు ఎన్.పి.ఏ గా మారగా బ్యాంకు వారు నిర్వహించిన వేలంలో అట్టి ఆభరణాలు నకిలీవని గుర్తించగా దర్యాప్తులో ఏన్కూరులో శ్రీపాది సతీష్ (ఏ.1)మరియు రామచంద్రోజు నరేష్ (ఏ.4)లు కలిసి..మోనిక జ్యువలరీ షాప్..పేరుతో వ్యాపారం నిర్వహిస్తూ కొం తమంది ప్రజలను మోసం చేసినట్లు కూడా వెలుగులోకి వచ్చింది.ఈవిషయం పై అందిన ఫిర్యాదుల పై కూడా కేసులు నమోదు చేయడం జరిగింది. ప్రజల కు విజ్ఞప్తి ఏమనగా..బ్యాంకుల్లో గోల్డ్ లోన్లు తీసుకునే సమయంలో నకిలీ ఆ భరణాలు వినియోగిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.ఎవరైనా ఇటువంటి మోసపూరిత చర్యలకు పాల్పడితే చట్ట ప్ర కారం చర్యలు తప్పని ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు.

# వ్యక్తి అదశ్యంపై కేసు నమోదు

దమ్మ పేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:



దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో ఓ వ్యక్తి అద శ్యంపై కేసు నమోదు కాబడింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన ఈడ నాగేంద్రబాబు ఆయుష్ కంపెనీలో మొక్కజొన్న విత్తనాల ఆర్గనైజర్‌గా పనిచేస్తున్నాడు. గత నెల 31న యదావిధిగా తన విధులకు వెళ్ళి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు అనేక చోట్ల వెతికిన ఆచూకి లభ్యం కాకపోవడంతో తప్పిపోయిన వ్యక్తి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విశ్వబ్రాహ్మణ ఉద్యోగులకు ఘన సన్మానం

చింతకాని ప్రభాతవార్త

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల ప్రభుత్వ ఉద్యోగులకు మాతృ సంఘం ఆధ్వర్యంలో నేరడ గ్రామంలో చిన్నోజు గోవర్ధన చారి నివాసంలో ఘన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అద్దంకి నాగేశ్వరరావు పోదోటి సోమేశ్వరరావు లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ వృత్తిపరంగా జీవనం కొనసాగిస్తూ ఆయా కుటుంబాల నుండి చదువులో నైపుణ్యత సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వ్యక్తులకు ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వీరిని ఆదర్శంగా తీసుకొని బ్రాహ్మణ విశ్వకర్మల యొక్క సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరు అనేక రంగాలలో విజయాలను అధిగమిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు తెలిపారు. సంఘం పరంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మకులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా సంఘం సభ్యులు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆ యొక్క సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని దానికి గ్రామస్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో చిన్నోజి రవీంద్ర చారి తాటుకునూరి శ్రీను సారి అనసూయ శ్రీనివాస్ సత్యవతి ప్రసన్న పాండురంగ చారి బ్యాంక్ చారి గంటల సుబ్బాచారి తిప్పర్తి రామాచారి తదితరులు ఈ సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు



# ఆక్రమణలో విద్యుత్ స్థంబాలు

- తాత్కాలిక ప్రహరీ అని వదిలిస్తే .. అదే శాశ్వతం అవుతుంది
- కంటికి కానరాని బోరుపంపు
- అశోక్‌నగర్ కొత్తకాలనీలో వింత విడ్డూరం
- విద్యుత్‌స్థంబాల రక్షణదిశగా కృషి చేస్తాం .. ఏఈ రాజారావు



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని అశోక్‌నగర్ కొత్తకాలనీలో వింత విడ్డూరం చోటుచేసుకుంది. ఒక ఆక్రమణదారుడు తనకున్న అత్యాశతో కరెంటు స్థంబాలనే కాదు .. ఏకంగా ప్రజలకు కోసం ఏర్పాటు చేసిన బోరుపంపును కూడా అది శిథిలావస్థకు వచ్చిందని గమనించి ఎవరికి తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా ఆక్రమించి చుట్టూరు తాత్కాలిక ప్రహారి నిర్మించాడు. ఈ విషయాన్ని అనేకసార్లు కాలనీ వాసులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళగా .. స్పందించిన అధికారులు బోరు పంపును ప్రజలకు కొరకు మాత్రమే ఉపయోగించాలని, ఆక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించినట్లు సమాచారం. కానీ అవేమీ పట్టని ఆక్రమణదారుడు ఇప్పటి వరకు కూడా చలనం లేకుండా ఉండడం గమనార్హం.



## - ఆక్రమణలో విద్యుత్ స్థంబాలు

ఆ కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్థంబాలను సైతం ఆక్రమించుకుని చుట్టూరు తాత్కాలిక ప్రహారీ గోడను నిర్మించి గేట్లను సైతం ఏర్పాటు చేసుకుని తాళం వేసుకుంటున్నాడు ఆ ప్రబుద్ధుడు. ఒకవేళ ఉన్నట్టుండి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే గేటు లోపల ఉన్న కరెంటు స్థంబాలను పరిశీలించడానికి వెళ్ళామన్నా గేటు తాళం తీసివేశాక వెళ్ళాల్సిందే. అప్పటి వరకు విద్యుత్ శాఖ సిబ్బంది ఎదురుచూడాల్సిందే. నేడు తాత్కాలిక ప్రహారీని నిర్మించిన ప్రబుద్ధుడు ... రాను రాను నన్ను ఎవ్వరూ ఏమీ చేయలేరనే ధీమాతో శాశ్వత ప్రహారీ గోడ నిర్మించిన ఆశ్చర్యపోనవసరం లేదు. కావున ముందుగానే సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రజలకు ఉపయోగపడే బోరుపంపును, విద్యుత్ స్థంబాలను కాపాడాల్సిందిగా కాలనీ వాసులు కోరుతున్నారు.

## -విద్యుత్‌స్థంబాల రక్షణదిశగా కృషి చేస్తాం.. ఏఈ రాజారావు

ఈ అంశమై విద్యుత్ శాఖ ఏఈ రాజారావును ప్రభాతవార్త వివరణ కోరగా .. విద్యుత్‌స్థంబాల రక్షణ దిశగా కృషి చేస్తామని, ఆక్రమణదారులకు నోటీసులు పంపిస్తామని, ఆ తరువాత వచ్చే స్పందనను బట్టి గ్రామపంచాయతీ అధికారులను సమన్వయం చేసుకుని విద్యుత్ స్థంబాలను కాపాడతామని అన్నారు. విద్యుత్ అనేది మానవ మనుగడలోని అత్యవసరాలలో ఒకటని, అటువంటిది ఏమైనా విద్యుత్ అంతరాయం ఏర్పడితే మరమ్మత్తులు చేసుకునే వీలు లేకుండా ఆక్రమించడం సబబు కాదని హితవు పలికారు.

# భద్రాచలంలో ఏప్రిల్ 10న ఆదివాసి సాంస్కృతిక ఆత్మీయ సమ్మేళనం

## -హాజరుకానున్న రాష్ట్ర మంత్రి సీతక్క

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవన్ లో ఏప్రిల్ 10 (శుక్రవారం) ఆదివాసీ సాంస్క ృతిక ఆత్మీయ సమ్మేళనం, కోయ ఇలవేల్పుల చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ఒక ప్రకటనలో తెలిపింది. ఈ వేడుకకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని వెల్లడించారు. వీరితో పాటు పలువురు శాసనసభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా ఉన్నతాధికారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, ఆదివాసి పెద్దలు తదితరులు పాల్గొంటున్నందున ఆదివాసి గిరిజన సంఘాల ప్రతినిధులు మరియు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నారు.

# చలివేంద్రం ఏర్పాటు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** వేసవికాలం దృష్ట్యా బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ సర్పంచ్ సుభద్ర బుధవారం గ్రామంలోని ప్రధాన కూడలిలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఆమె ఉప సర్పంచ్ బుక్కుల రవితో కలిసి ప్రారంభించారు. వేసవికాలంలో బాటసారులకు ప్రజలకు దప్పిక తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పుల్లారెడ్డి నాగిరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ చట్టాలను అమలు చేయాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** ఏజెన్సీలోని చట్టాలను అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని ఏవిఎస్పి జిల్లా అధ్యక్షుడు సోంది మల్లు దొర డిమాండ్ చేశారు దుమ్ముగూడెం తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ కు బుధవారం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలకు రక్షణ లేకుండా పోయిందని ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా క్రయ విక్రయాలు నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు సర్వేస్ పూనెం రామ్మూర్తి లింగరాజు తదితరులు పాల్గొన్నారు.




# పోడియం కామయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

## – సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామారావు పేట గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ కార్యకర్త పోడియం కామయ్య (75) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు అతని భౌతిక కాయాన్ని బుధవారం సిపిఎం పార్టీ నాయకులు సందర్శించారు పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మర్మం చంద్రయ్య ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ అమరజీవి పోడియం కామయ్య ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాల పోరాటంలో ముందుండి నడిపిన మంచి కార్యకర్తఅని గుర్తు చేశారు పోడియం కామయస్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఉమ్మడి రామారావు పేట గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీరు సాగునీరు అదే విధంగా రామారావు పేట గ్రామంలో పోడు భూమి పోరాటంలో ముందుండి పోరాడిన నాయకుడనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు కామయ్య మృతి కుటుంబానికే కాదు పార్టీకి కూడా తీరనిలోటని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మర్మం చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యురాలు కొరసా చిలకమ్మ సరియం కోటేశ్వరావు లక్ష్మీ ౹నగరం సర్పంచ్ సరియం రాజమ్మ, స్థానిక సర్పంచ్ శాఖ కార్యదర్శి సోడి శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ వర్సా చిన్నారావు సోడి రాంబాబు, పూజారి వీరస్వామి బొజ్జి సీతారాములు సత్యం కుర్సం ధర్మరాజు కంగాల శ్రీను కొండమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# వస్తువుల గురించి కొనుగోలుదారులకు వివరించండి

## - ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్

భద్రాచలం, ప్రభాతవార్త :



ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ప్రత్యేక శ్రద్ధతో గిరిజనులకు ఆర్థికంగా చేయూత అందించడానికి నూతనంగా ప్రారంభించిన భద్రగిరి మార్ట్ కు వివిధ ఆర్గానిక్ నిత్యవసర సరుకులు కొనుగోలు చేయడానికి వచ్చే వినియోగదారులకు ఆ సరుకులకు సంబంధించిన వివరాలు మరియు ఉపయోగాలు తెలియజేసి కొనుగోలు చేసేలా చూడవలసిన బాధ్యత భద్రగిరి మార్ట్ లో పనిచేయుచున్న మేనేజర్ మరియు సిబ్బందిపై ఉందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. బుధవారం ఉదయం ఐటిడిఏ యూనిట్ అధికారులతో కలిసి భద్రగిరి మార్ట్ ను సందర్శించి మార్ట్ లో ఉన్న నిత్యవసర సరుకుల వివరాలు మరియు నిత్యవసర సరుకుల స్టాక్ ఎంట్రీ, వివిధ రకాల నిత్యవసర సరుకుల అమ్మకాలు జరిపిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు ఆర్గానిక్ మరియు సేంద్రియ పంటల ద్వారా గిరిజన రైతులు సరఫరా చేసే వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఎస్ హెచ్ జి, సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నడుపుకుంటున్న గిరిజన మహిళలు సరఫరా చేసే నిత్యవసర సరుకులు మన్నికైనవి మాత్రమే తీసుకొని వినియోగదారులకు అందించాలని, భద్రగిరి మార్ట్ కు వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఇతర నిత్యవసర సరుకులు ఆర్డర్ ను బట్టి సంబంధిత యజమానులు వారికి సంబంధించిన నిత్యవసర సరుకులు సరఫరా చేయగానే వెంటనే నాణ్యతను పరిశీలించి స్టాక్ ఎంట్రీ చేసి డిజైన్ గా ప్యాకింగ్ చేసిన తర్వాత వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. వినియోగదారులకు అందించే నిత్యవసర సరుకులు ఎం ఆర్ పి రేటు ప్రకారమే విక్రయించాలని, భద్రగిరి మార్ట్ లో పనిచేసే సిబ్బంది వినియోగదారులు ఇంకా ఏమైనా కొత్తగా ఆర్గానిక్ మరియు న్యూట్రిషన్కు సంబంధించిన నిత్యవసర సరుకులు కావాలని అడిగితే వాటికి సంబంధించిన వివరాలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలియజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, జేడీఎం హరికృష్ణ, జిసిసి మేనేజర్ జయరాజ్, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ, భద్రగిరి మార్ట్ మేనేజర్ భార్గవి, సిబ్బంది శ్రీనివాస్, సాయి చంద్, కార్తీక్, ఝాన్సీ లక్ష్మి, నవ్య, భవ్య, భూదేవి తదితరులు పాల్గొన్నారు.



# ఏప్రియల్ 10న ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపిక

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల జాబితాలో ఎంపిక ప్రక్రియ ఈనెల 10వ తేదీన ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్ రామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు 2025 26 సంవత్సరానికి గాను లబ్ధిదారుల ఎంపిక కమిటీ నిర్వహించే సమావేశానికి వివిధ బ్యాంకు అధికారులు దరఖాస్తుదారులు అర్హత పత్రాలతో హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

**- సర్పంచ్ సరిత ఠాగూర్**

**చుంచుపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** చంచుపల్లి మండలం, రామాంజనేయ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని రామాంజనేయ కాలనీ ఆటో స్టాండ్ సమీపంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేయబడింది. ఈ చలివేంద్రాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ సరిత ఠాగూర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చలి వేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, సిపిఐ నాయకులు నాని, ఉపసర్పంచ్ కోడూరి నాగేష్, సిపిఐ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ బయ్యా, ఆటో డ్రైవర్లు, కాలనీ వాసులు బాజ్జీ, వార్డ్ సభ్యులు, ఆర్.ఎం.పి డాక్టర్ పాల్గొన్నారు.




# షైన్ హై స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలెబ్రేషన్స్

**బోనకల్, ప్రభాతవార్త:** స్థానిక షైన్ హై స్కూల్ లో కిండర్ గార్టెన్ విద్యార్థుకు గ్రాడ్యుయేషన్ డే చాలా ఘనంగా నిర్వహించారు...చిన్నారులు ఈ అకాడమిక్ ఇయర్ పూర్తి చేసుకున్న సందర్భంగా చిన్నారులకు సర్టిఫికెట్స్ ని జారీ చేసారు... ఈ సందర్భంగా కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ చిన్నారులను అభినందించారు.. ఈ గ్రాడ్యుయేషన్ డే అనేది పిల్లలకి మంచి ప్రోత్సాహకం గా ఉపయోగపడుతుందని అన్నారు...ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ షేక్ అన్సర్ పాషా, డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత, అడ్మినిస్ట్రేషన్ డేగల వేలాద్రి, కిండర్ గార్టెన్ ఉపాధ్యాయులు ఉప్పున్నగట్ల కమల, మోర్ల ఉమారాణి, షేక్ రుక్సానా, కేసరి స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.



# పూర్తి సోలార్ విద్యుత్ మండలంగా బోనకల్

**బోనకల్, ప్రభాతవార్త:**

మండల పరిధిలో గల 22 గ్రామపంచాయతీలలో పియం ఘర్ సోలార్ విద్యుత్ పథకంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు ప్రతి ఒక్క ఇంటికి మంజూర అయింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బోనకల్ మండలాన్ని తీసుకుని 1380 కోట్ల రూపాయలతో పథకానికి రూపకల్పన చేశారు అందులో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో ఉన్న విద్యుత్ స్తంభాలను తీసివేసి 9 మీటర్ల పొడవున్న నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి గృహ అవసరాలకు వినియోగానికి పోను మిగిలి ఉన్న కరెంటును గ్రిడ్ కు అనుసంధానం చేయడానికి శరవేగంగా పనులు ప్రారంభమైనాయి ప్రతి ఒక్క ఇంటిలో నూతన మీటర్లు సోలార్ ప్లేట్స్ ఇన్స్టాలేషన్ జరుగుతుంది ప్రతి గ్రామపంచాయతీలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేటప్పుడు అన్ని గ్రామ పంచాయతీలలో విద్యుత్ స్తంభాలు స్టాక్ వస్తున్నాయి స్థానిక ప్రజలు అందుబాటులో ఉండి భవిష్యత్తులో అవసరాలకు ఆటంకాలు కలగకుండా ఉండేటట్లు ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ శాఖ సిఎండి తెలిపారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆత్మ కమిటీ చైర్మన్...

**బోనకల్, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన చైతన్య గ్రామ సమైక్య సంఘాలు ఆధ్వర్యంలో, మార్క్‌ఫెడ్ సహకారంతో బోనకల్ లో మండల కేంద్రంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రని ప్రారంభించిన,ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, ఎమ్మార్వో రమాదేవి , స్థానికసర్పంచ్ బానోతు జ్యోతి , ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు , రావినూతల గ్రామ సర్పంచ్ బద్రు నాయక్ , ఏపిఎం కే.వెంకటేశ్వర్లు. చిరునోముల గ్రామ అధ్యక్షుడు గోడ నరసయ్య శాస్త్రి, సి.సి వెంకటరావమ్మా , ఏఈవో రజిత, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.



# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వారంతపు సమావేశం

**కల్లూరు, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఆద్వర్యంలో వారంతపు సమావేశం జరిగినది. త్రాగునీటి సమస్య, ఎస్సి కార్పొరేషన్ లోన్లు, ఇందిరమ్మ ఇళ్ల పథకం,ఉపాధి హామీ పథకం, శానిటేశాన్ గురించి కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తో సమీక్ష చేయడం జరిగింది. మండల ప్రత్యేక అధికారీ పుష్పలత మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు రాకుండా చూడాలని. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కార్యదర్శులకు ఆదేశించారు. ఈ రోజు తో ఎస్సి కార్పొరేషన్ లోన్ల దరఖాస్తు గడువు ముగిసినందున దరఖాస్తుదారులు ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, చదువుకున్న వాటికి సంబంధించిన ధ్రువపత్రాలు, అనుభవానికి సంబంధించి ఉన్న ధ్రువపత్రాలు,డ్రైవింగ్ సంబంచిన వారు లైసెన్స్, వ్యవసాయానికి, గేదెలకు అప్లై చేసినవారు పట్టదారు పాసు పుస్తకం నకలు మొదలగు ధ్రువపత్రాలు రేపు లోపు ఎంపిడిఓ కార్యాలయం లో అందించాలని ఇదివరకు దరఖాస్తులు ఇచ్చిన వారు పై వాటిలో ఏవైనా సర్టిఫికెట్లు మరిచిపోయిన రేపులోపు కార్యాలయం లో అందించాలని ఎంపిడిఓ చంద్రశేఖర్ తెలియజేశారు. దరఖాస్తులు ఇవ్వనివారి యొక్క పేర్లు సెలెక్షన్ కమిటీ పరిగణనలోకి తీసుకోబడదని ఆన్లైన్ చేసిన వారు గమనించాలని ఎంపిడిఓ తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్లు కు సంబంచి ప్రభుత్వం ఇచ్చిన సూచనలు, మార్పులు, మినహాయింపులు వివరించడం జరిగినది. ఈ సమావేశం లో మండల ప్రత్యేక అధికారి, ఏ ఈ లు హౌసింగ్, పంచాయితీ కార్యదర్శులు, మునిసిపాలిటీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# లింగాలలో వేము అజరయ్య సంస్మరణ కార్యక్రమం

**కల్లూరు, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని లింగాల గ్రామ సర్పంచ్ వేము కృష్ణ తండ్రి వేము అజరయ్య ఇటీవల మరణించగా బుధవారం లింగాలలోని వారి స్వగృహంలో నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరవత్ మోహన్ నాయక్ హాజరై అజరయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పిహెచ్సి వైద్యులు నవ్య కాంత్, కల్లూరు కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్, భాగం ప్రభాకర్, నోటి కృష్ణారెడ్డి, రవికుమార్, వాసు, బాల, పాగా బాబురావు, దినకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే సహకారంతో గన్ని బ్యాగులు ట్రాన్స్పోర్ట్‌కు కొరత ఉండదు

**- ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ**

**- ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు**

**- కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్**

**కల్లూరు, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:**

సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహాయ సకారంతో కల్లూరు వ్యవసాయం మార్కెట్ పరిధిలోని అన్ని సొసైటీలకు గన్ని బ్యాగులు ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కొరత ఉండదని కల్లూరు వ్యవసాయ మార్కెట్ మహిళా చైర్మన్ భాగం నీరజ అన్నారు. బుధవారం కల్లూరు వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ లు ప్రారంభించారు. అనంతరం కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు రైతు బంధు సన్నాలకు బోనస్, ప్రతి ఒక్క రైతుకు కౌలు రైతుకు ప్రోత్సాహం అందించిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని రైతుల శ్రేయస్సు లక్ష ్షగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో రైతే రాజుగా లక్ష ్యసాధనలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వ్యవసాయానికి 24 గంటలు ఉచితంగా రైతులకు విద్యుత్ భూమి పన్ను లేకుండా, రైతు పొలానికి పెట్టుబడి కింద ఉచితంగా రైతు భరోసా, పండించిన ధాన్యానికి బోనస్ రూపంలో క్వింటాకు రూ,500 రూపాయలను అందించి రైతుల కష్టానికి ప్రతిఫలంగా రైతే రాజుగా తీర్చిదిద్దిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు అనంతరం ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ కల్లూరు వ్యవసాయ మార్కెట్ పరిధిలోని అన్ని సొసైటీలకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ యొక్క ఆలోచనల మేరకు రైతులకు అందుబాటులో గన్ని బ్యాగులు ట్రాన్స్పోర్ట్ సౌకర్యము వర్షాలు ఏర్పడితే గింజ తడవకుండా పట్టాలను ముందస్తుగానే స్టాక్ పెట్టి రైతులకు సొసైటీల ద్వారా అందించిన ఏకైక ఎమ్మెల్యే మన సత్తుపల్లి శాసనసభ్యురాలు అని నిరంతరం ప్రజల శ్రేయస్సు తన శ్రేయస్సుగా భావించిన ఏకైక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు తాసిల్దార్ బ్రహ్మేశ్వర రావు, కల్లూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, పిఎసిఎస్ ఇన్చార్జి అధికారిని, సి ఈ ఓ వేలాద్రి కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు భూక్య రాంబాయి, దాసరి సుధారాణి, ఉబ్బన రాంబాబు, కల్లూరు ఆర్ ఐ కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, యాస శ్రీకాంత్, జాస్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# 11న ఏరియాలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి...

**- ఏర్పాట్లపై సమీక్షించిన అధికారులు**

రుద్రంపూర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:
కొత్తగూడెం ఏరియా జిఎం ఆదేశాల మేరకు, ఎస్.ఓ టు జిఎం కోటి రెడ్డి ఆధ్వర్యంలో సింగరేణి కొత్తగూడెం ఏరియా యాజమాన్యం ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను సార్థకంగా, ప్రేరణాత్మకంగా నిర్వహించేందుకు చేపట్టవలసిన కార్యాచరణపై లైజన్ ఆఫీసర్లు, బిసి ఓబిసి సభ్యులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు చర్యలు, అవసరమైన ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణ విధానం, వేదిక ఏర్పాటు, అతిథుల ఆహ్వానం, సభా నిర్వహణ, పాల్గొనే అధికారుల బాధ్యతల కేటాయింపు వంటి అంశాలపై విస్తృతంగా



చర్చించారు. మహాత్మా పూలే సమానత్వం, విద్యా విస్తరణ, సామాజిక న్యాయం వంటి మహోన్నత ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్.ఓ టు జిఎం కోటి రెడ్డి, ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ రాజు, లైజన్ ఆఫీసర్ బి. అనంత రామయ్య, డివైఎస్ఈ (సివిల్) కె. రాజా రామ్, ఎస్. షకినాల సమ్మయ్య, సనబోయిన శ్రీనివాస్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# ఎంసిహెచ్ లో సేఫ్ మదర్‌హుడ్ డే

కొత్తగూడెం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:



జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ సందర్భంగా ఎంసిహెచ్ రామవరం వద్ద ఖిసేఫ్ మదర్‌హుడ్ డేఖి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంసిహెచ్ రామవరం సిబ్బంది, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, బోధకులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్లు, అలాగే జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన గర్భిణీలు, ప్రసవానంతర తల్లులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. గర్భధారణ ముందు సంరక్షణ, ప్రసవ సమయంలో సంరక్షణ, ప్రసవానంతర సంరక్షణ, పీసీపీఎన్డీటీ చట్టం ప్రాముఖ్యత, బేటీ బచావో బేటీ పడావో పథకం, తల్లి ఆరోగ్యం, పోషణ పై వివరించారు. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కొత్తగూడెం సూపరింటెండెంట్, ఎంసీహెచ్ రామవరం ప్రసూతి, గైనకాలజీ విభాగం హెచ్ఓడీ, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ కొత్తగూడెం ప్రిన్సిపల్, నర్సింగ్ సూపరింటెండెంట్, ఇతర సిబ్బంది హాజరయ్యారు.



# గ్యాస్ పైపులైన్ పనులు వేగవంతం చేయాలి

**- సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:




ఖమ్మం నుండి భద్రాద్రి కొత్తగూడెం వరకు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) పైపులైన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఈ మేరకు ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్, మెగా డిస్ట్రిబ్యూటరీ సంస్థ క్వాలిటీ ఇంచార్జ్ రామకృష్ణతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి పైపులైన్ రూట్ మ్యాప్, ప్రస్తుత పనుల పురోగతి, ఎదురయ్యే సవాళ్లు, తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర సమాచారం తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ అమలులో ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పైపులైన్ నిర్మాణంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూసేకరణ, అనుమతుల మంజూరు, రోడ్ల తవ్వకాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాల్లో జాప్యం లేకుండా



వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన సింగిల్ విండో విధానం ద్వారా 24 గంటల్లో అనుమతులు పొందే విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, డిగ్ అండ్ రీస్టోర్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరతను నివారించడానికి పీఎన్జీ సరఫరాను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొంటూ, మెగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యత గల అంశంగా పరిగణించాలని తెలిపారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టుకు నోడల్ అధికారిగా జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్‌ను నియమించినట్లు తెలిపారు. శాఖల మధ్య సమన్వయం కోసం పరిశ్రమల శాఖను బాధ్యతలు అప్పగించినట్లు వెల్లడించారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ జిల్లా స్థాయి కమిటీ సభ్యులు పీఎన్జీ సరఫరా లక్ష్య సాధనకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్ శాఖ ఎస్ఈ మహేందర్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, పంచాయతీ అధికారి సుధీర్, సంబంధిత శాఖల అధికారులు, సీజీడీ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# తాగునీరు, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి...

**- అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలి**

**- గత నిర్ణయాలను తప్పనిసరిగా అమలు చేయాలి**

**- జిల్లాలో అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష**

**- ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీలు రఘు రామ్ రెడ్డి, బలరాం నాయక్**

కొత్తగూడెం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:
జిల్లా అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని, ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పనుల పురోగతిని నివేదికల రూపంలో ఎప్పటికప్పుడు సమర్పించాలని ఎంపీ రామ సహాయం రఘురామ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దిశా సర్వసభ్య సమావేశం బుధవారం జిల్లా కేంద్ర ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎంపీ రామ సహాయం రఘు రామ్ రెడ్డి అధ్యక్షత వహించారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కోచైర్మన్‌గా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, దిశా కమిటీ సభ్యులు, సంబంధిత శాఖలు జిల్లా అధికారులు హాజరయ్యారు. గత దిశా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతి సమగ్రంగా సమీక్షించబడింది. పెండింగ్ పనులను వేగవంతం చేసి, గత నిర్ణయాలను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టంగా సూచించారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం లో భాగంగా గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తుందని, ఇప్పుడు కేవలం 60 శాతం మాత్రమే ఇచ్చే విధంగా మార్పు వచ్చి, మిగిలిన 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. అదేవిధంగా గృహ నిర్మాణ శాఖలో అనేక మార్పులు రావడం వలన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో సమస్యలు తలెత్తుతున్నాయని, ఈ సమస్యల పరిష్కారం కోసం సమగ్ర చర్చ జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కీలకమని, ప్రతి పథకం లక్ష్యాలకు అనుగుణంగా లబ్ధిదారులకు సమయానికి ప్రయోజనాలు చేరేలా పర్యవేక్షణ పెంచాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్ వంటి ప్రాథమిక సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. మణుగూరు, ఇల్లందు, భద్రాచలం, కొత్తగూడెం తదితర ప్రాంతాల ప్రభుత్వ ఆసుపత్రుల పరిశుభ్రత, ఆహార నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ, అంబులెన్స్, డయాలసిస్ సేవల విస్తరణ, సికిల్ సెల్ అనీమియా, హెచ్పీవీ వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమాలపై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి అని సూచించారు. మిషన్ భగీరథ, అమృత్ పథకాల కింద తాగునీటి సరఫరా, పైప్‌లైన్ లీకేజీలను తొలగించడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీలలో త్రాగునీటి సరఫరా పనులను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, ఆర్ బి, విద్యుత్ శాఖల పనుల ఆలస్యంపై ఆగ్రహం వ్యక్తం చేసి, ఐటీడీఏ నిధులతో చేపట్టిన పనులలో ఆలస్యానికి కారణాలను వివరించాలని అధికారులు నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్రంగా చర్చించి, అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, మారుమూల ప్రాంతాల వరకు త్రాగునీటి సరఫరా కల్పించాలని, ఆసుపత్రుల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయడం కోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దిశా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రాధాన్యతగా తీసుకుని వాటి అమలును వేగవంతం చేయాలని, ప్రతి శాఖ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ,



పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు సకాలంలో చేరేలా పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని, పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్ వంటి ప్రాథమిక సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. శాసన సభ్యులు తమ నియోజకవర్గ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతిపై అధికారులు సమగ్ర వివరణ ఇవ్వాలని కోరారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తదితరులు తమ నియోజకవర్గాల్లో పథకాల అమలు స్థితిగతులపై అధికారుల నుంచి సవివర నివేదికలు కోరారు. ఈ సమావేశంలో ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, అశ్వరావుపేట మున్సిపల్ చైర్ పర్సన్ శశికళ, డి ఆర్ డి ఓ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, దిశా కమిటీ సభ్యులు బుర్ర సురేష్, యేసుమని, స్వర్ణ జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలుపై పరిమితులు ఎత్తివేయాలి

**చింతకాని ప్రభాత వార్త ఏప్రిల్ 8:**

మండలంలో రైతులు పండించిన మొక్కజొన్న పంటను ఎలాంటి పరిమితులు లేకుండా మార్కపెడ్ ద్వారా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని తెలుగుదేశం రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. చింతకాన టిడిపి కార్యాలయంలో బుధవారం విలేకరు సమావేశం నిర్వహించారు ప్రభుత్వం ఒక్క రైతు నుంచి గరిష్టంగా 26 క్వింటాళ్ల వరకు మాత్రమే మొక్కజొన్న కొనుగోలు చేస్తామని విధించిన పరిమితిని వెంటనే ఎత్తివేయాలని వారు కోరారు. ఎకరానికి సుమారు 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుండగా, కేవలం 26 క్వింటాళ్లకు మాత్రమే పరిమితం చేయడం వల్ల మిగిలిన పంటను ఎక్కడ అమ్ముకోవాలో తెలియక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు.ప్రైవేట్ వ్యాపారులు క్వింటాల్‌కు సుమారు రూ.1800 మాత్రమే చెల్లిస్తున్నారని, దీనివల్ల రైతులకు క్వింటాల్‌కు రూ.600 వరకు నష్టం వాటిల్లుతోందని అన్నారు. కాబట్టి రైతుల వద్ద ఉన్న మొత్తం మొక్కజొన్నను ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు అలాగే కౌలు రైతులు ముందుగానే కౌలు చెల్లించి, అప్పులు



తెచ్చుకుని పంట పండిస్తుంటే, వారిపై కూడా ఆంక్షలు విధించడం అన్యాయమని వారు అన్నారు కౌలు రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.నాగులవంచ, పాతర్లపాడు, పొద్దుటూరు తదితర గ్రామాల్లో వెంటనే మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మొక్కజొన్నను కొనుగోలు చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు నాయకులు నన్నక రామారావు ఏటుకూరి రవి,కోశాధికారి మల్లెల సత్యనారాయణ, సీనియర్ నాయకులు ననక గోపాలరావు, బండి ప్రసాద్, కూచిపూడి సతీష్, కేతపోయిన సురేష్, పొనుగోటి బాబురావు, కిలారి గోపి, పొనుగోటి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటర్నతమ్మ సేవలు మరువలేనివి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి**

**బోనకల్, ప్రభాతవార్త:**

సిపిఐ సీనియర్ సభ్యురాలు వల్లబోయిన వెంకటరత్నమ్మ సేవలు మరువలేనివని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి కొనియాడారు. మండలంలోని రాయన్నపేట మాజీ సర్పంచ్ వల్లెబోయిన జానయ్య సతీమణి వల్లెబోయిన వెంకటరత్నమ్మ సంస్మరణ బుధవారం రాయన్నపేట గ్రామంలో జరిపారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జమ్ముల జితేందర్రెడ్డి మాట్లాడుతూ జానయ్య, వారి కుటుంబ సభ్యులు పార్టీ అభివృద్ధి కోసం ఏనలేని కృషి చేశారన్నారు. పార్టీ పిలుపు నిచ్చిన కార్యక్రమాల్లో వెంకటరత్నమ్మ చురుగ్గా పాల్గొని ప్రజా సమస్యలు పరిష్కారంలో ముందుదేదన్నారు. జానయ్య, తూము ప్రకాశరావు అడుగుజాడల్లో, గ్రామ అభివృద్ధి కోసం ఆయన వెంట నిలిచారన్నారు. టిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్రాజు వెంకటరత్నమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహరావు, తోట రామాంజనేయులు, ఏనుగు గాంధీ, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మాజీ జడ్పీటీసీ బానోత్ కొండ, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, బొమ్మినేని కొండలరావు, బొమ్మినేని నాగేశ్వరరావు, శాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచంద్రరావు, మండల నాయకులు తోటపల్లి ఆనందరావు, మరీదు ఈశ్వరమ్మ, మరీదు వెంకటేశ్వర్లు, చెన్నయ్య, కాంగ్రెస్ నాయకులు పరుచూరి సురేష్, కొంగర రామారావు, టిఆర్ఎస్ నాయకులు జంగా రవికుమార్, ఉయ్యూరు రాధకృష్ణ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత రహదారులు అన్నీ సిసి రోడ్లుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎంపీలాడ్స్ నిధులతో సిసి రోడ్లకు డా.కోట**

**రాంబాబు భూమి పూజ**

**మధిర ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఎంపీ లార్డ్స్ నిధుల నుండి మంజూరైన సిసి రోడ్లకు జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు బుధవారం భూమి పూజలు చేశారు. మండల పరిధిలోని నిదానపురం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం గ్రామాలను అన్ని రంగాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అగ్రభాగాల నలిపేందుకు కృషి చేస్తున్నదని అన్నారు.గ్రామాల్లో మట్టి రోడ్లు గా ఉన్న అంతర్గత రహదారులను సిసి రోడ్లుగా మార్చడమే లక్ష ్యంగా ప్రభుత్వం కోట్లాది రూపాయల



నిధులను కేటాయిస్తుందని అన్నారు. అదేవిధంగా మధిర నియోజకవర్గంను అభివృద్ధి పథంలో ఉరుకులు పెట్టిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ అమరవాది సత్యనారాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ రత్నకుమారి, కటికల సీతారామి రెడ్డి, బొగ్గుల వీరారెడ్డి, చావలి రామరాజు, ఐలూరి జనార్ధన రెడ్డి, కపిలవాయి సత్యనారాయణ రాజు, వెంపాటి ప్రభాకర్, రమేష్, ఇర్మియా, అక్కినపల్లి నాగేశ్వరరావు, సోమ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు....

# విద్యుత్ కార్మికుల సమ్మె

**మధిర ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**



విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్స్, అన్మాండ్, పీస్ రేట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్స్ జేఏసీ పిలుపుమేరకు మధిర విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయ సమీపంలో దీక్షా శిబిరం ఏర్పాటు చేసుకొని మధిర డివిజన్ పరిధిలోని కార్మికులు సమ్మె కొనసాగిస్తున్నారు. కార్మికుల సమస్యలు యాజమాన్యం పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నట్లు కార్మికులు తెలియజేశారు. ఈ సమ్మెకు విద్యుత్ శాఖలోని ప్రధాన ట్రేడ్ యూనియన్స్ 327 యూనియన్, 1104 యూనియన్ మరియు టిఆర్వికే ఎస్ యూనియన్ మధిర డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని పూర్తిస్థాయిలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

# నేడు వల్లభిలో ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం

**- ప్రజలకు ఆరోగ్య సేవలు**

**ముదిగొండ, ప్రభాతవార్త, ఏప్రిల్ 8:**

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వల్లభి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (శిబీది జ్ఞ్ఞు)లో నేడు (ఏప్రిల్ 9, గురువారం) ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు.ఈ శిబిరంలో ప్రత్యేక వైద్య బృందం ద్వారా ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేయనున్నారు. జనరల్ ఫిజీషియన్‌తో పాటు పిల్లల వైద్య నిపుణులు, ఎముకల వైద్యులు, దంత వైద్యులు, మహిళల వైద్య నిపుణులు, కంటి వైద్యులు పాల్గొని వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు.వైద్య పరీక్షలు చేయించుకోవాలనుకునే వారు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు మరియు ఫోన్ నంబర్‌తో హాజరు కావాలని వైద్యాధికారి సూచించారు.ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వల్లభి వైద్యాధికారి కోరారు.




# నేడు నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పర్యటన

**- ఎర్రుపాలెం, మధిర, బోనకల్ మండలాల్లో అభివృద్ధి పనులకు భూమి పూజలు, ప్రారంభత్సవాలు**

**మధిర ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**



మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గురువారం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు ఎర్రుపాలెం మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థినిలకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుండి ములుగుమాడు కు చేరుకొని రూ.36.50 కోట్ల నిధులతో కట్టలేరు రెండో ఫేస్ అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు. అక్కడినుండి బయలుదేరి మధిర మండలం మాటూరుపేటకు చేరుకొని గ్రామం నుండి అంబర్పేట వరకు రూ.7.71 కోట్లతో నూతనంగా నిర్మించిన బిటి రోడ్డుకు భూమి పూజ చేయనున్నారు. అక్కడినుండి మిట్టగూడెం (ఏపీ) గ్రామానికి చేరుకొని గ్రామం నుండి మల్లారం వరకు రూ.10.60 కోట్లతోనూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తారు. అక్కడినుండి మధిర పట్టణానికి చేరుకొని నూతనంగా నిర్మించిన ఎన్పీడీసీఎల్ నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అక్కడే రూ.26 లక్షలతో కొత్తగా ఎలక్ట్రికల్ రెవిన్యూ కార్యాలయం నిర్మాణానికి, రూ. 49 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ఎస్ పి ఎం భవన నిర్మాణానికి భూమి పూజలు చేస్తారు. అనంతరం ప్రజా భవన్ లో అధికారులతో ఇందిరమ్మ గృహ నిర్మాణాలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన సమీక్ష సమావ్నేశ లో పాల్గొంటారు. అనంతరం బోనకల్ మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల బాలికలకు సైకిలను పంపిణీ చేయనున్నారు. కార్యక్రమం అనంతరం హైదరాబాద్కు బయలేరు వెళ్తారు. ఈ మేరకు హైదరాబాద్ ప్రజా భవన్ కార్యాలయ వర్గాలు వివరాలు వెల్లడించారు.

# శిల్వరాజ్‌కు మందకృష్ణ మాదిగ భరోసా

**- ప్రజా సేవకుడిపై దాడి దురదృష్టకరం**

**ముదిగొండ ప్రభాతవార్త, ఏప్రిల్ 8:** ముదిగొండ మండలంలో పండ్రేగుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పాము శిల్వరాజ్ కిడ్నాప్ ఘటన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా సంఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధినేత మందకృష్ణ మాదిగ ఫోన్ ద్వారా శిల్వరాజ్‌తో మాట్లాడి ఆయనకు ధైర్యం చెప్పారు. "ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది. మీ అన్నగా నేను మీతోనే ఉంటాను" అని ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.ప్రజా సేవలో ఉన్న వ్యక్తిపై ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని మందకృష్ణ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో కేసును ఛేదించడంలో పోలీసులు చేసిన కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జాతీయ, జిల్లా నాయకులు, అలాగే మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, వంగూరి ఆనందరావు మాదిగ, పగిడికత్తుల ఈదయ్య మాదిగ, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ, మండల ఇంచార్జ్ భద్రం మాదిగ, మండల అధ్యక్షుడు బొడ్డు అనిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక కృషి

### - నిరంతరం పరిశుద్ధ పనులతో బిజీ బిజీ

### - ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్న సర్పంచ్ కళ్యాణి

**రుద్రంపూర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు గౌతంపూర్ పంచాయతీ సర్పంచ్ సపావత్ కళ్యాణి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ప్రతిరోజు పంచాయతీలోని అన్ని వార్డుల్లో తిరుగుతూ పారిశుద్ధ్య పనులను దగ్గర నుండి చేయిస్తున్నారు. పదో వార్డు





నర్సరీలను పరిశీలించి సూచనలు చేస్తున్న సర్పంచ్







పంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను దగ్గరుండి పరిశీలిస్తున్న సర్పంచ్

మెంబర్ సపావత్ సురేష్ నర్సరీ వద్ద మొక్కల పర్యవేక్షణ చేస్తున్నారు చెత్తాచెదారాన్ని ట్రాక్టర్లో ఎత్తిస్తున్నారు. దింతో పాటు వేపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడం డ్రైనేజీలను శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించడం అదేవిధంగా అన్ని వార్డులను శుభ్రం చేయిస్తూ పారిశుద్ధ కార్మికులతో నిరంతరం పనులు చేయిస్తున్నారు. ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీలను నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని పంచాయతీని పారిశుద్ధ్యంలో మరింత ముందుకు తీసుకెళ్తామని అన్నారు. మండలంతో పాటు జిల్లాలో ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దేలా తాను కృషి చేస్తున్న అని అన్నారు. పంచాయతీ పాలకవర్గం తో పాటు ప్రజల సహాయ సహకారాలతో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తున్నామని అన్నారు.

# పాల్వంచలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు పనిచేయకపోవడం..

### - రోజుకొక ప్రమాదం ప్రజల్లో ఆందోళన

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 08(ప్రభాతవార్త):**



పాల్వంచ పట్టణంలో అంబేద్కర్ సెంటర్ మరియు దమ్మపేట సెంటర్ వద్ద ఇటీవల ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఇప్పటివరకు సక్రమంగా పనిచేయకపోవడం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది.కొన్ని వారాల క్రితం ఏర్పాటు చేసిన ఈ సిగ్నల్స్ ప్రారంభంలో మాత్రమే కనిపించి,ప్రస్తుతం మాత్రం నిర్వీర్యంగా మారినట్లు స్థానికులు చెబుతున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు ముందు వేగంగా ఈ సిగ్నల్ లైట్లు



అమర్చినప్పటికీ,అనంతరం వాటి నిర్వహణపై అధికారులు దృష్టి పెట్టలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి."ముఖ్యమంత్రి మళ్లీ వస్తేనే ఇవి పనిచేస్తాయేమో" అంటూ ప్రజలు వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు.పగలు రాత్రి తేడా లేకుండా ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేస్తేనే వాహనదారులు నియమాలు పాటించే అవకాశం ఉంటుందని,తద్వారా రోడ్డు ప్రమాదాలు కొంతవరకు తగ్గుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా రద్దీ ప్రాంతాలైన ఈ రెండు సెంటర్లలో సిగ్నల్స్ పనిచేయకపోవడం వల్ల ట్రాఫిక్ గందరగోళం ఏర్పడుతోందని వారు చెబుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, సిగ్నల్ లైట్లను వెంటనే మరమ్మతులు చేసి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎంపీని కలిసి సన్మానించిన కొత్వాల...

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లను రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు శాలువా, బొకేలతో సన్మానించారు. పాల్వంచ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఖిదిశఖి సమావేశం సందర్భంగా కొత్తగూడెం పొంగులేటి క్యాంపు కార్యాలయానికి వచ్చిన రఘురాంరెడ్డి, బలరాం నాయక్ లను కొత్వాల మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎంపీలతో కలిసి కొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల



చంద్రశేఖరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగ సీతారాములు, ఆళ్ళ మురళి, ఉకంటి గోపాలరావు, సందు ప్రభాకర్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, సామ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసులు అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనవద్దు

### - పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్

**పాల్వంచ రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వలస ఆదివాసి గ్రామం అయినా రెడ్డిగూడెం ప్రభాత్ నగర్ గ్రామంలో బుధవారం గ్రామోత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై సురేష్ పాల్గొని మాట్లాడుతూ... ఆదివాసీలు నక్సలిజం వైపు గాని, ఇతర ఎలాంటి అసాంగిక కార్యక్రమాలకు పాల్గొనకూడదని అన్నారు. దానివల్ల ఏర్పడే నష్టాలు/ఇబ్బందులు గురించి తెలియజేసారు. పిల్లలను



చదువుకోవడం గురించి, వారి చదువుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. ఇట్టి గ్రామోత్సవ కార్యక్రమం లో టీచర్లు కొర్స మల్లయ్య, పడిగ సత్యనారాయణ పాల్గొన్నవారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా కన్వీనర్‌గా బుడగం నాగేశ్వరరావు

**పాల్వంచ టౌన్ ,ఏప్రిల్ 08(ప్రభాతవార్త):**



స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా కన్వీనర్‌గా పాల్వంచకు చెందిన బుడగం నాగేశ్వరరావు నియమితులయ్యారు.ఈ సందర్భంగా బుధవారం ఖమ్మంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ,నేతాజీ స్థాపించిన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి విశిష్టమైన చరిత్ర ఉందన్నారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి,జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్, జాతీయ కార్యదర్శి ఆర్.వి.ప్రసాద్, నాయకులు కొండ దయానంద్, కృష్ణమూర్తి,బుచ్చిరెడ్డి,దిలీప్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని,నేతాజీ ఆశయాలను ప్రజల్లో విస్తరింపజేస్తానని ఆయన తెలిపారు.

# సింగరేణిలో ఘనంగా ఈద్ మిలాప్ వేడుకలు

**రుద్రంపూర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**



సృష్టికర్త అయిన దేవుడు ఒక్కడేనని, మనుషుల మధ్య విభేదాలు మనమే సృష్టించుకున్నవేనని సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజు అన్నారు. కొత్తగూడెం ప్రాంతంలోని 5 ఇంక్లైన్ గ్రూప్ మైన్స్‌లో నిర్వహించిన ఈద్ మిలాఫ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేవుడు అందరికీ గాలి, నీరు, ఆహారం సమానంగా ఇస్తున్నాడని, కానీ మనుషులు మాత్రం మతాల పేరుతో విభేదాలు సృష్టించుకుంటున్నారని పేర్కొన్నారు. నిజంగా దైవాన్ని నమ్మే వారు ఎప్పుడూ సాటి మనిషిని బాధ పెట్టరని, మానవత్వమే అసలైన భక్తి అని తెలిపారు. సింగరేణి కార్మికులు కులమతాలకు అతీతంగా కలిసి పనిచేస్తూ, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తున్నారని, ఈ భావనపై ప్రతి కార్మికుడు గర్వపడాలని ఆయన అన్నారు. "నేను మాత్రమే సుఖంగా ఉండాలి" అనే భావన కాకుండా, "మనమంతా బాగుండాలి" అనే ఆలోచనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే, మనకు అన్నం పెట్టే సింగరేణి సంస్థను నిబద్ధతతో పనిచేసి కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అన్ని యూనియన్ల సంబంధించిన నాయకులు, గని మేనేజర్ శ్యాం ప్రసాద్ వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్ సమక్షంలో శాలువతో కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్ద షేక్ అబ్దుల్ బాసిత్, గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్, గని వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్ ,ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ గ,



ముఖ్యఅతిథి బాసిత్ ,హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు , బ్రాంచ్ సెక్రెటరీ ఆసిఫ్ , కుమార్ , చిలక రాజయ్య, బుర్ర రమేష్, రఫీ, మొహమ్మద్ ఉమర్ ఫారూఖ్, గౌసుద్దీన్, షకీల్, ఖాజా పాషా, జిలాని, శంషుద్దీన్, రబ్బాని, సాబీర్, తాజుద్దీన్, శంషుద్దీన్ ఇతర అధికారులు, కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో సంబురంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సంబరంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. విద్యార్థుల ఫోటోలతో మెమెంటోలు బహుకరించడంతో వారి ఫోటోలతో ఉన్న మెమెంటోను అందుకున్న విద్యార్థులు మురిసిపోయారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్లే గ్రూపులో చేరిన విద్యార్థులు, గత 9 సంవత్సరాలుగా విద్యార్థులు పాఠశాలలో అన్ని తరగతులను పూర్తి చేసుకుని ఐదవ తరగతిలో గ్రాడ్యుయేషన్ పట్టాలను అందుకోవడం హర్షనీయమన్నారు. తమ పాఠశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తూ తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నారని, ఇదేవిధంగా భవిష్యత్తులోనూ తమ పాఠశాలకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.






## సర్వేంద్రియానం నయనం ప్రధానం

**- కంటి వైద్య నిపుణులు డాక్టర్ రాము నాయక్**

**- ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ,బి స్కాన్ నేత్ర పరీక్ష పరికరాలు**

**- ప్రారంభించిన సూపరిడెంటెండెంట్ డాక్టర్ డి.నరేందర్**

**ఖమ్మం వైద్య విభాగం,ఏప్రిల్ 8(ప్రభాతవార్త):**

సర్వేంద్రియానం నయనం ప్రధానమని కంటి వైద్య నిపుణులు డాక్టర్ రాము నాయక్ అన్నారు. బుధవారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో నేత్ర వైద్య సేవలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ రాము నాయక్ ఆధ్వర్యంలో మరో అడుగు పడింది .ప్రజలకు ఇంకా మెరుగైన కంటి వైద్య సేవలు అందించడానికి కంటి శుక్లలను,అంతర్భగాలను పరీక్షడానికి ఏ, బి మోడ్ స్కానింగ్ మెషిన్ లను ఆసుపత్రి సూపరిడెంటెండెంట్ డాక్టర్ డి. నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ,బి మోడ్ స్కానింగ్ అనేవి కంటి లోపలి భాగాలను పరిశీలించిన కి ఉపయోగించే రెండు రకాల ఆల్ట్రా సౌండ్ స్కాన్లు అని అన్నారు. ఏ స్కానింగ్ ఇది కంటి పనులు మరియు కంటి లోపలి భాగాల మధ్య గాని కలవడానికి ఉపయోగిస్తామని సాధారణంగా శుక్లాల సర్జరీకి ముందు దీనిని ఉపయోగిస్తారని, కంటిలో అమర్చాల్సిన కృత్రిమ లెన్స్ యొక్క పవర్ ను లెక్కించడానికి, కంటి పొడవను ఇది కచ్చితంగా కొలుస్తుందని అన్నారు. అదేవిధంగా బి మోడ్ ఆల్ట్రాస్కానింగ్ ఇది డైమెన్షనల్ స్కాన్ అని కంటి లోపలి భాగాలు రెటినా వంటి స్పష్టంగా కనిపించినప్పుడు, కంటిలో తీవ్రమైన శుక్లాలు ఉన్నప్పుడు లేదా రక్తస్రావం జరిగినప్పుడు,కంటి లోపలి భాగాలను చూడడానికి దీని ఉపయోగిస్తారని తెలిపారు.ఈ వైద్య సదుపాయన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకువాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సువరిడెంటెండెంట్ డాక్టర్ బి.కిరణ్ కుమార్, ఆర్ ఎంఓ డాక్టర్ రాంబాబు, కంటి వైద్య విభాగం నిపుణులు, పాల్గొన్నారు.



## నేడు వనజీవి రామయ్య చిత్ర బృందానికి సన్మానం

**ఖమ్మం, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఖివనజీవి రామయ్యఖి లఘు చిత్రం తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఖిగద్దర్ అవార్డుఖి (ఉత్తమ ప్రథమ లఘు చిత్రం) గెలుచుకున్న సందర్భంగా, నేడు (గురువారం) ఖమ్మం నగరంలో చిత్ర బృందానికి ఘన సన్మానం జగనన్నట్లు. ఖమ్మం జిల్లా అటవీ శాఖ వాస్విక్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ తెలిపారు.ఏప్రిల్ 9 గురువారం ఉదయం 10:00 గంటలకు శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**

ద్విచక్ర వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. నగరంలో సరైన నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చైన్ స్నాచింగ్ వంటి నేరాలు పాల్పడి తప్పించుకునేందుకు నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ముమ్మర తనిఖీ చెప్పటారు. సరైన నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ వద్ద వాహనదారులకు 14 వేల రూపాయలు, రాంగ్/ అపోజిట్ డ్రవింగ్ చేస్తున్న వాహనాలకు 17 వందల రూపాయలు వరకు జరిమానా విధించి, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, సరైన నెంబర్ ప్లేట్లు తెచ్చుకొని అమర్చిన వాహనాలకు వెసులుబాటు కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిరక్ష్యంగా రోడ్లపై వాహనాలు నిలపడం ద్వారానే జరుగుతున్నాయని, అదేవిదంగా మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, రోడ్లపై తిరిగే వాహనాలకు తప్పనిసరిగా అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, ప్రతీ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. పెండింగ్ ఛానళ్లు చెల్లించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు తీసుకుంటున్న ట్రాఫిక్ నిబంధనలకు ప్రజలు సహకరించాలని కోరారు.



## పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని షటిల్ బ్యాడ్మింటన్ కోర్ట్ ప్రారంభించిన పోలీసు కమిషనర్ సునిల్ దత్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:



స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఖమ్మం పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా సిటీ అర్మ్డ్ పోలీస్ హెడ్ క్వాటర్స్ ఆవరణలోని ఇటీవల ప్రారంభమైన స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో అత్యాధునిక హంగులతో నూతనంగా నిర్మితమైన షటిల్ బ్యాడ్మింటన్ కోర్ట్ ను బుధవారం పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...పోలీస్ కుటుంబాల కోసం ఆధునిక సౌకర్యాలు, శిక్షణ, కోచింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మానసిక ఉల్లాసంతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. అదేవిదంగా శారీరక దారుఢ్యం కోసం షటిల్ బ్యాడ్మింటన్ కోర్టును పోలీసు సిబ్బందికి అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం ఇటువంటి సౌకర్యాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామాని అన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణంలో అహర్నిశలు కష్టపడి పనిచేసిన పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందిస్తూ ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు (ఏఆర్) కుమారస్వామి, విజయబాబు, ఏఆర్ ఏసిపి లు సుశీల్ సింగ్, నర్సయ్య, ఎస్బి ఏసిపి మహేష్, సిసిఎస్ ఏసీపీ సర్వర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కామరాజు, శ్రీశైలం, సాంబశివరావు సురేష్, నాగుల్ మీరా, ఇన్స్పెక్టర్లు రాజిరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జనగణన కార్యక్రమాన్ని ఖచ్చితత్వంతో పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**

జన గణన2027కు సంబంధించి గృహ సముదాయాల బ్లాక్‌లు (హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌లు) గుర్తించి సి.యం.యం.ఎస్. (సెన్సస్ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్) పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు.బుధవారం ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జనగణన కార్యక్రమం, పిఎన్జీ గ్యాస్ పైప్ లైన్, ధ్యానం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై తహాశీల్దార్లు, ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్లు, వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లకు సంబంధించి ఫిజికల్ వెరిఫికేషన్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. గ్రామ స్థాయిలో ల్యాండ్‌మార్క్‌లు, పాఠశాలలు, దేవాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు తదితర గుర్తులను బ్లాక్ వారీగా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.హౌస్ లిస్టింగ్ బ్లాక్‌కు సంబంధించిన వివరాలు ఖచ్చితమైన సమాచారంతో సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జనగణన 2027 రెండు దశలలో జరుగుతుందని, ప్రస్తుత సంవత్సరం హౌజ్ లిస్టింగ్ కార్యక్రమం, మే 10 నుంచి ప్రారంభం అవుతుందని, ప్రతి ఇంటికి సంబంధించిన వివరాలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. హౌస్ లిస్టింగ్ ప్రకారం జనాభా వివరాల సేకరణ చేయడం జరుగుతుందని, ప్రతి 300 ఇండ్లు 800 జనాభా ఒక బ్లాక్ గా (హెచ్.ఎల్.బీ.) నిర్దేశించి జనాభా లెక్కల చేసేందుకు బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఫీల్డ్ సర్వే సమయంలో మనం వేసుకునే అంచనా కంటే ఎక్కువ ఇండ్లు ఉండే అవకాశం ఉన్నందున అధికంగా ఎన్యుమరేటర్లు నియామకం చేపట్టాలని అన్నారు.పట్టణ ప్రాంతాలలో హెచ్.ఎల్.బీ. లు మరింత పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుల వారీగా ఏర్పాటు చేయనున్న హెచ్.ఎల్.బీ. పేపర్ మీద రిపోర్ట్ సిద్ధం చేసుకొని ఆన్ లైన్ నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి హెచ్.ఎల్.బీ. పరిధిలో ఉన్న ఇండ్లు, ఏం ఉన్నాయో సరిగ్గా ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అన్నారు.హెచ్.ఎల్.బీ. ప్రక్రియ ఎంత పకడ్బందీగా చేసుకోగలిగితే రాబోయే కాలం పాటు జనాభా లెక్కల కార్యక్రమం అంత ప్రశాంతంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు. గ్రామ పంచాయతీలు, వార్డుల హెచ్.ఎల్.బీ. ఆన్ లైన్ ఎంట్రీ చేయాలని కలెక్టర్ సూచించారు.



## ప్రతి ఒక్కరూ నిబద్ధతో పని చేయాలి

**- మణుగూరు ఏరియా డివిజన్(పర్సనల్) ఎస్.రమేష్**

**మణుగూరు,ప్రభాతవార్త, ఏప్రిల్ 8:**
ప్రతి ఒక్కరూ సంస్థ పట్ల నిబద్ధతతోబాధ్యతాయుతంగా పని చేయాలని మణుగూరు ఏరియా డిజిఎం(పర్సనల్) ఎస్ రమేష్ అన్నారు. ఆయన బుధవారం ఏరియా జనరల్ మేనేజరీ కార్యాలయ సమావేశ మందిరం నందు ఏరియా ఏర్సనల్ డిపార్ట్ మెంట్లకు సంబందించిన సంక్షేమ అధికారులు, పి.ఒ.ఏ లు, ఆయా డిపార్ట్మెంట్ల మినిస్టియల్ స్టాఫ్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు.తొలుత 2022, 2023, 2024, 2025 లలో విధులకు గైర్హాజరైన కార్మికుల చార్జ్షీట్ ఎంక్వైరీ ప్రక్రియ సమీకించారు. అనంతరం ఇతర కారణాల వల్ల ఛార్జ్షీట్ పొందిన ఉద్యోగుల ఎంక్వైరీ పూర్తి చేయాలని ఎంక్వైరీ ఆఫీసర్లను ఆదేశించాలన్నారు.ప్రతి నెల 5వ తేదీ లోపు



గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి , సీనియర్ పిఒలు సింగు శ్రీనివాస్, వి. రామేశ్వర రావు, డి. సరేశ్ , సంక్షేమ అధికారులు వంశీ కృష్ణ, చంద్రకిరణ్ , సాయి మోనిక, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఎం. నరసింహా రావు, మధు, ఎండి షాబుద్దీన్, సుభాని . అన్ని విభాగాల మినిస్ట్రియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో క్యాంటీన్‌లకు సిలిండర్లు సరఫరా చేయాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 8:**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో క్యాంటీన్ లకు కమర్షియల్ గ్యాస్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో కార్మికులకు క్యాంటీన్ నందు తినుబండారాలు, బోజన సౌకర్యం నిలుపుదల చేయడం జరిగిందని సింగరేణి సూపర్ బజార్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఏరియా కు సరిపడ డొమెస్టిక్ సిలిండర్లు సరఫరా చేయాలని కోరుతూ మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో



బుధవారం సింగరేణి సూపర్ బజార్ కొత్తగూడెం డివిజనల్ మేనేజర్ కె. దేవదాసుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగెల్లి మాట్లాడు తూ డొమెస్టిక్ సిలిండర్లు సరఫరాలో అంతరాయం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్,మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో నాలుగు లేబర్ కోడ్‌ల ప్రతులు దగ్ధం

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 8:**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఐఎఫ్ టి యూ ఆధ్వర్యంలో జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేయాలని, కార్మికులందరూ నాలుగు లేబర్ కోడ్ ల ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్,కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, కే నాగేశ్వరరావు, యు



శివరామకృష్ణ, ఐ గోపి, జి శ్రీనివాసరావు, కే నాగరాజు, షేక్ రజబ్ అలీ , ఈ పవన్ కుమార్, వై శంకర్, ఎం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను సత్కరించిన రేషన్ డీలర్లు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 08:**
అశ్వాపురం మండల నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సూర్య ప్రకాష్ ను అశ్వాపురం రేషన్ డీలర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ జిల్లా అధ్యక్షులు కొడాలి వెంకటేశ్వరరావు,కొండ్రు వంశీ,పాయం భద్రయ్య, స్వరూప,సోడి సత్యవతి. రజిత ,భవాని. బండ్ల వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులపై సమీక్ష

**- ఎంపిడివో వెంకటేశ్వరరావు**

**పినపాక,ప్రభాతవార్త,ఏప్రిల్ 08:**
ఉపాధి హామీ పనులను సమర్ధవంతంగా అమలు చేయాలని ఎంపిడివో వెంకటేశ్వరరావు సూచించారు.మండల కేంద్రంలో గల ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ పథకం అమలుపై ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులలో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హుడైన ప్రతి కార్మికుడికి ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. పనులు సమయానికి పూర్తి కావాలని, రికార్డులు సక్ర మంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.





గ్రామ స్థాయిలో పనుల పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ వీరభద్రస్వామి, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ

**అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 08:**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెల్లిపాక బంజర లో సోషల్ ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన మిట్టపల్లి ప్రసాద్ మూర్తి 5 వేల రూపాయల విలువ చేసే సౌండ్ సిస్టం ను పాఠశాలకు, ఫంక్షన్ హాల్ కు 2 వేల విలువచేసే ఫ్యాన్ ను స్థానిక సర్పంచ్ మండ్రు వెంకట రామకృష్ణ ఓబిలినేనీ మహేశ్వరావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కూడా మంచి సహృదయంతో పాఠశాలకు వితరణ చేయడం అభినందనీయమని ప్రశంసిస్తూ వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొర్రె ముచ్చు



వెంకటరమణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్క శంకర్, మాజీ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వర్లు, రాంబాబు, శ్రీనివాసరావు ,రవికుమార్, మున్నలాల్, మంగయ్య, స్వాతి, జ్యోతి పాల్గొన్నారు.




## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో, ఎపిఓ

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఏప్రిల్ 08:**



అశ్వాపురం మండలంలోని మొండికుంట, మల్లెల మడుగు గ్రామ పంచాయతీ లలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పనులను ,కూలీల హాజరు పట్టికను అశ్వాపురం మండల ఎంపిడిఓ ముత్యాలరావు, ఎపిఓ సీతారామయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య,ఫీల్డ్ అసిస్టెంట్ లు పర్సిక భాస్కర్,వేల్పుల అమృత,కార్యదర్శి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాభ్యాసం చేయించిన సర్పంచ్

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 08:**



వెంకటాపురం గ్రామపంచాయతీలోని వెంకటాపురం గ్రామంలోని అంగన్వాడి స్కూల్ లోని అక్షరాభ్యాస కార్యక్రమంలో సర్పంచ్ మడకం మూలమ్మ పాల్గొని పిల్లలచే అక్షరాభ్యాసాన్ని చేయించారు.అనంతరం వెంకటాపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఆకస్మికంగా తనిఖీ చేసి మెనూ మరియు స్కూల్లో ఉన్న సమస్యల గురించి పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరు మరియు వివరాలు సేకరించారు.విద్యార్థుల బోజన విషయంలో రాజీ పడవద్దని, మెనూ ప్రకారం ఆహారం అందించాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ పెద్దలు మడకం భద్రయ్య ,మడకం పార్వతమ్మ అంగన్వాడి టీచర్లు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనం తనిఖీ..

**- సేవలపై అధికారుల సమీక్ష**

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఏప్రిల్ 08:**



మండలంలో ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న 108 అంబులెన్స్ వాహనాన్ని బుధవారం సంబంధిత అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. జీవీకే గ్రీన్ హెల్త్ సర్వీసెస్‌కు చెందిన ఆడిట్ అధికారి కిషోర్,భద్రాచలం డివిజన్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ మనోహర్ తో కలిసి వాహనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లో ఉన్న వైద్య పరికరాలు, ఔషధాలు, ఆక్సిజన్ సిలిండర్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్, వాహన నిర్వహణ పరిస్థితిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు వేగంగా,నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు.సిబ్బంది స్పందన సమయం,కాల్ రిస్పాన్స్,రోగుల పట్ల వ్యవహార శైలి వంటి అంశాలపై కూడా సమీక్ష నిర్వహించారు.సేవల్లో ఎలాంటి నిరక్ష్యం ఉండకూడదని,ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈఎంటి సుజాత, ఆదిలక్ష్మి, పైలెట్ సాయినాథ్ పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కార్మిక వ్యతిరేక లేబర్ కోట్లు రద్దు చేయాలి

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఏప్రిల్ 8 ని ప్రతిజ్ఞ దినంగా పాటించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టి యు)జాతీయ కమిటీ నాయకులు తెలిపారు. బుధవారం బుగ్గవాగు సమీపంలోని భగత్ సింగ్ సెంటర్లో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలతో నిరసన తెలిపి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, రాష్ట్ర సహాయకార్యదర్శి ఎం.డి.రాసుద్దిన్ మాట్లాడుతూ 1929 ఏప్రిల్ 8న బ్రిటిష్ పార్లమెంటులో షహిద్ భగత్ సింగ్, బట్కేశ్వర్ దత్తులు పొగబాంబులు వేశారని, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దేశంలో కార్మిక పోరాటాలను, ప్రజాపోరాటాలను అణిచివేసేందుకు నిర్బంధ చట్టాలను ప్రవేశపెట్టిన సందర్భంగా బాంబులను విసిరి బ్రిటిష్ వారిని గడగడలాడించారని అన్నారు. నేడు దేశంలో నరేంద్ర మోడీ సర్కార్ పిడికెడు మంది కార్పొరేట్



సంస్థల ప్రయోజనాలకోసం, పెట్టుబడిదారుల సంపద పెంపు కోసం 50కోట్లమంది కార్మికుల రక్త మాంసాలను దోచి పెట్టేందుకు 29కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చారని విమర్శించారు. కామ్రేడ్స్ షహీద్ భగత్ సింగ్, బట్కేశ్వర్ దత్తుల స్ఫూర్తితో కార్మికవర్గం లేబర్ కోడ్ లను రద్దుచేసే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులుకొప్పుల శ్రీనివాస్, నరాటి వెంకన్న, రామిశెట్టి నరసింహారావు, తొగర సామెల్, పల్లి సుధాకర్, బి.లాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే దేశద్రోహ కేసు నమోదు చేస్తారా: నాయిని రాజు

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న సిపిఐ ఎంఎల్ ప్రజాపందా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పై దేశద్రోహ కేసు నమోదు చేసి (ఎన్ఐఎ) విచారణకు రమ్మని పిలవడం సిగ్గుచేటు అన్నారు. బుధవారం ఎల్లన్న భవనంలో సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు పాల్గొని మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం, తన రహస్య ఏజెండాను అమలు చేస్తుందని దేశంలో బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినటువంటి వాళ్ళని జైల్లో పెట్టడం ఎందుకు ఈ దేశంలో ప్రశ్నించే గొంతుకులను లేకుండా చేయటం అందుకు బిజెపి ప్రభుత్వం తన జేబు సంస్థలైనటువంటి ఎన్ఐఏ లాంటి సంస్థలను ఉపయోగించుకుంటుందని వారి సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామిక దేశమేన అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. గతంలో మనం చూసాం కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన అనేకమంది, మేధావులను ప్రజా నాయకులను విప్లవకారులను జర్నలిస్టులను, హత్యలను చేయించడం జైళ్లల్లో పెట్టడం బిజెపి ప్రభుత్వానికి రివాజుగా మారిందన్నారు. ఈ పద్ధతిని మార్చుకోకపోతేదేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని వెంటనే రంగారావు మీద మోపి విచారణకు రమ్మనే, తప్పుడు నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో ఇల్లందు డివిజన్ సహాయ కార్యదర్శి రేస్ బోస్ ఏఐయుకేస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, టియు సిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొన్నారు.

## కొప్పురాయ్ పాఠశాలలో వార్షికోత్సవం

**- కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు హాథిరాం, సర్పంచ్ కళ్యాణ్**

**టేకులపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**



టేకులపల్లి మండలం ఎంపీపీ ఎస్ కొప్పురాయ్ పాఠశాలలో వార్షికోత్స వం కార్యక్రమం ముఖ్య సుమన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ



కార్యక్రమంలో అతిథిగా గిరిజన ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు వాంకుడోత్ హాథిరాం నాయక్ సర్పంచ్ చింత కళ్యాణ్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండి వారు చైతన్యవంతులుగా తీర్చిదిద్దే విధంగా ప్రభుత్వ పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులు ఆ విధంగా వారిని ఆటలు పాటలు నృత్యాలు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ముందుండి నడిపించే విధంగా తయారు చేయాలని భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం ఇదే ఏ విధంగా గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు కల్పించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింత కళ్యాణ్ ఉపాధ్యాయులు బాలాజీ నాయక్ సీతారాం పిటిఏ చైర్మన్ సమ్మక్క సుప్రియ అంజలితదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఎజెండాగా ఎమ్మెల్యే పాయంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఏప్రిల్ 08;**

మండల అభివృద్ధి ఎజెండా గా మండలంలో పలు సమస్యలపై పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను కలిసి వినతిపత్రాలను అందజేసిన అశ్వాపురం మండల కాంగ్రెస్ నాయకులు. అశ్వాపురం మండల పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించాలని కోరుతూ బుధవారం అశ్వాపురం మండల నాయకులు శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను మణుగూరు క్యాంపు కార్యాలయంలో కలసి వినతిపత్రాలు అందజేశారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్లు అధికసంఖ్యలో కేటాయించాలని కోరారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే పాయం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకులు ఒరుగంటి రమేష్ బాబు, సర్పంచ్‌లు సబ్కా పిచ్చయ్య, కుంజా జాను, ఉపసర్పంచ్ హర్షా నాయక్, బూరెడ్డి వెంకటరెడ్డి, గాదె వెంకట రెడ్డి, కందుల లక్ష్మణ్, బిక్కసాని సత్యనారాయణ, అక్కిన శ్రీను, కన్నెబోయిన నాగరాజు, షేక్ షర్ఫుద్దీన్, తెల్లం వీరభద్రం, రావులపల్లి వెంకటనర్సయ్య, మారం మల్లిఖార్జునరావు, కణితి పద్మ, రావులపల్లి నరసింహారావు, మోత్కురి సుబాకర్, గుడ్ల వెంకన్న, కోలా శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ని సన్మానించిన సర్పంచ్ సంధ్య మల్లారెడ్డి దంపతులు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 08:**

మొండికుంట గ్రామపంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య మల్లారెడ్డి దంపతులు గ్రామస్తులతో కలిసి ఈ రోజు అశ్వాపురం తహశీల్దార్ జి సూర్యప్రకాష్ బి జి కొత్తూరు వచ్చిన సందర్భంగా శాలువ కప్పి మెమెంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొల్లు ఉప్పల్ రెడ్డి, ఆకిటి రవీందర్ రెడ్డి, పూజల రవి, సోమ వెంకటరెడ్డి, కొల్లు రవీందర్ రెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కష్టాలకు చెక్

**- చేతి పంపులకు మరమ్మతులు**

**ములకలపల్లి, ఏప్రిల్ 08 ప్రభాతవార్త:**



గ్రామాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు మూకమామిడి గ్రామ పంచాయతీ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి చొరవ చూపారు. పంచాయతీ పరిధిలోని మొగరాలగుప్ప పాఠశాల, ఒడ్డుగుంపు గ్రామాల్లో పాడైన చేతి పంపులను మంగళవారం మరమ్మతు చేయించారు. స్థానికులు మరియు విద్యార్థులు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న విషయం సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆమె పంపులను పరిశీలించగా, లోపలి భాగాలు తుప్పు పట్టి పనిచేయకుండా ఉన్నట్లు గుర్తించారు. దీంతో కొత్త సామగ్రిని తెప్పించి రిపేర్ పనులు పూర్తి చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో పాడైన చేతి పంపులను దశలవారీగా మరమ్మతు చేయిస్తామని చెప్పారు. భూగర్భ జలాలు తగ్గే అవకాశముండడంతో ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కేసుపాక శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కీసరి లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు స్వరూప భవాని, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన ఎంపీ, ఎమ్మెల్యే

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 8:**



మండల పరిధిలోని వినోబానగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌడం నరసింహారావు కుమార్తె అభినయ, సంజయ్ ల వివాహ వేడుక స్థానిక యల్లంకి గార్డెన్ లో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, లచ్చు నాయక్, రామిశెట్టి రాంబాబు, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు పలు పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



## పాఠశాలను సందర్శించిన ఎంఇఓ ప్రసాదరావు

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట పట్టణంలోని ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారిప్రసాదరావు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ



సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను, మధ్యాహ్న భోజన మెనూ, వంట చేసే పరిసరాలను పరిశీలించి జిల్లా కలెక్టర్ సందర్శనలో కలెక్టర్ ఆదేశించిన సూచనలను పాటించాలని అన్నారు. వంట ఏజన్సీ వారితో, స్వచ్ఛమిత్రతో ముచ్చటించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పి హరిత, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయురాలు వి శారద తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయం

### దగ్గుల శ్రీనివాసరెడ్డి

*తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త*

రబీ సీజన్‌లో వేలాది ఎకరాల్లో పండించిన వరి అమ్మకానికి సిద్ధంగా ఉన్నా ప్రభుత్వం నేటి వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం పట్ల బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ రైతు దగ్గుల శ్రీనివాసరెడ్డి తీవ్ర అభ్యంతరం తెలిపారు. వరి కు తల్లాడ మండలం కేంద్ర బిందువు కాగా గతంలో మండలంలో 12 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా నేటి వరకు ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయం అన్నారు. రబీలో వేసిన వరి పంటకు సక్రమంగా నీరు రాకపోగా, పంట దిగుబడి కూడా తగ్గిందని, అయినా వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతు వరి పంట వేయగా పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొనగా విక్రయించడం కోసం నేటి వరకు డిసిఎంఎస్, సివిల్ సప్లై అధికారులు కూడా కొనుగోలు కేంద్రాలపై శ్రద్ధ చూపకపోవడం



పట్ల ధ్వజమెత్తారు. వాతావరణంలో మార్పు వచ్చి వర్షం పడుతుందనే భయంతో రైతు కల్లాల వైపు చూస్తుండగా ఖాళీ జాగా కనిపిసేనత ధాన్యం ఆరబోయగా ఏప్రిల్ నెల ఆరంభం నాటికి కూడా కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంపై ప్రభుత్వానికి రైతుల పట్ల ఎంత చిత్త శుద్ధి ఉందో అర్థమవుతోందని, ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనకు సిద్ధమవుతాయని శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఇదిలా ఉండగా మొక్కజొన్న కూడా మండలంలో వేలాది ఎకరాల్లో సాగు చేశారని వారి పరిస్థితి కూడా దయనీయంగా ఉందని వాపోయారు.

## అన్నారుగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తుల స్వీకరణ

*తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెంలో గ్రామపంచాయతీలో సర్పంచ్ గొడ్ల ప్రభాకరరావు ఇల్లు లేని లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నెలలో రెండో దఫా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరుచేస్తామని ప్రచారం చేస్తున్న నేపథ్యంలో సర్పంచ్ గ్రామపంచాయితీలోనే గ్రామసభ ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభు త్వం గ్రామంలో గ్రామసభ నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు, పి. రమేష్, సైదమ్మ, పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

### అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్

*కారేపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా ప్రతిరోజు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేస్తుందని రావోజి తండా గ్రామ సర్పంచ్ బాలు నాయక్ అన్నారు.99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలం రావోజీ తండ గ్రామపంచాయతీలో



బుధవారం అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి లెవెల్ మనటరింగ్ సమావేశం నిర్వహిం చారు.. పిల్లలకు, గర్భిణీలకు బాలింతలకు బరువులు చూడటం. బాలా మృతం, పాల ప్యాకెట్లు, కోడిగుడ్లు తేదీలు, పరిశీలించి గడువు దాటిబా గున్నావా లేదా అని చూశారు ఈ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు, అంగన్వాడీ సెంటర్ నుండి, ఇచ్చే పౌష్టికాహార తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు, వారు తెలిపిన సూచనలు పాటించాలన్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య భాలు, పంచాయతీ కార్యదర్శి కె అనిల్ కుమార్, అంగన్వాడి టీచర్ కృష్ణవేణి, బిందు శ్రీ తల్లులు గర్భిణీలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## సీపీయం పార్టీ సీనియర్ నాయకుడు సంజీవరావు మృతి.

*ఏన్కూరు,ఏప్రిల్ 08, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన సీపీయం పార్టీ సీనియర్ నాయకులు బూరుగుమ్మల సంజీవరావు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు.సంజీవరావు మృతదేహాన్ని సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సందర్శించి మృతదేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మా ట్లాడుతూ..రేపల్లె వాడ గ్రామంలో సీపీయం పార్టీ బలోపేతానికి సంజీవరావు కృషి చేశారని ఆయన అన్నారు.సీపీయం పార్టీ నిర్మాణానికి పార్టీ నిర్మాణంలో సంజీవరావు కృషి ఎనలేనిదని ఆయన అన్నారు.సంజీవరావు మృతి పార్టీకి.. వారి కుటుంబానికి తీరని లోటు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కా ర్యక్రమంలో సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ,సుంకర సుధాకర్,సీపీయం పార్టీ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు,గిరిజన సంఘం జిల్లా అధ్య క్షులు బానోతు బాలాజీ,పార్టీ మండల కమిటీ సభ్యులు ఏర్పుల రాములు,గు డ్ల వెంకటేశ్వరరావు,ఇటికాల లెనిన్,రేపల్లెవాడ మాజీ ఎంపీటీసీ భూక్య లక్ష్మ పాపగంటి నాగార్జున,నామా రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.వ్య వసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి వెంకట్ ఢిల్లీ నుండి ఫోన్ లో కుటుంబ సభ్యులతో మాట్లాడి సంతాప సందేశాన్ని పంపించడం జరిగింది.






## పదిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తాం

### ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి

*దమ్మపేట రూరల్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త :*

పదో తరగతి ఫలితాలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తామని దమ్మపేట పీఎం శ్రీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉషారాణి అన్నారు. గత సంవత్సరం నూటికి నూరు శాతం ఫలితాలు సాధించామని తెలిపారు. పదో తరగతిలో 93 మంది విద్యార్థులు ఉండగా పరీక్షకు పూర్తి స్థాయిలో హాజరయ్యారని తెలిపారు. 13వ తేదీతో 10వ తరగతి పరీక్షలు పూర్తవుతా యన్నారు. ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ఎనిమిదో తేదీ నుంచి ప్రారంభమయ్యాయని 18వ తేదీ వరకు పరీక్షలు జరుగుతా యన్నారు.ఈనెల 24 నుంచి వేసవి సెలవులు ప్రారంభమవుతాయి అన్నారు. పీఎం శ్రీ పాఠశాలలలో వేసవిలో స్పోర్ట్స్ క్యాంప్ ఉంటుందన్నారు. ఇప్పటికే పాఠశాలల అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని వేసవిలో బడిబాట కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధిస్తామని ధీమ వ్యక్తం చేశారు.



## న్యాయవాదులు విధులు బహిష్కరణ

*దమ్మపేట రూరల్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త :*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యువ న్యాయవాది పూజారి ఎల్లయ్యను సోమవారం రాత్రి కొందరు దుండగులు దారుణంగా హతమార్చిన ఘటనపై దమ్మ పేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళి మాట్లాడుతూ న్యాయవాది హత్యకు సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారని దానిలో భాగంగా దమ్మపేట న్యాయవాదులు విధులు బహిష్కరించారని తెలిపారు. హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షి ంచాలన్నారు. కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ లక్కినేని నరేంద్ర, ఉపాధ్యక్షుడు సుధాకర్, సీనియర్ న్యాయవాది ఆడమ్స్, సంధ్యారాణి, భవాని కృష్ణ , దర్గావళి, బాలరాజు, ఉదయ్, అప్పారావు, శ్వేతా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

*తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త*

విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ట్రేడ్ యూనియన్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8 నుండి సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. లేని యెడల పోరాటాలకు సిద్దమవుతామని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### తల్లిదండ్రుల ఆశయాలను పిల్లలు నెరవేర్చాలి

## పోలంపల్లి సర్పంచ్

*కారేపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లు బోధనతో నేడు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందజేస్తున్నారని తల్లిదండ్రుల ఆశయాలకు పిల్లలు నెరవేర్చాలని పోలంపల్లి గ్రామ పోలంపల్లి గ్రామ సర్పంచ్ ధారావత్ హేమలత అన్నారు. మనబడి మన ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ బానోతు లావణ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో నేర్చుకున్న విద్య భవిష్యత్తులో పునాది లాగా ఉపయోగ పడుతుందన్నారు.మారుతున్న టెక్నాలజీ కి అనుగుణంగా విద్యార్థులు నూతన అంశాలు తెలుసుకొని ఉన్నత స్థానం పొందాలని ఆశ భావం వ్యక్తం చేశారు. నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం ఆర్థికంగా సహకరిస్తుందన్నారు.పోలంపల్లి పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి దిశగా నడపాలని ఉపాధ్యాయులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలలపై చూపిస్తున్న శ్రద్ధను ప్రశంసిస్తూ పిల్లలు మంచిగా చదువుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని రాబోవు సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కొరకు అల్పహార పథకము సన్నబియ్యంతో మధ్యాహ్న భోజన పథకము 21 రకాల వస్తువులతో ప్రత్యేకమైన కిట్టును ప్రభుత్వము అందిస్తుందని తెలిపారు.మాజీ సర్పంచ్ ధరావత్ భద్రునాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చదువుపై ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. ఒక విద్యార్థి చదివి ఉద్యోగం సంపాదిస్తే తన కుటుంబంతో పాటు వారిని చూసి మరికొంతమంది విద్యార్థులు చదువుకొని ఉద్యోగాలు సాధిస్తారని తద్వారా తమ కుటుంబము గ్రామము మండలం జిల్లా మొత్తం అభివృద్ధి దశలో చేరుతుందని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకములు పెన్సిళ్లు చదువుకోడానికి అనేక రకమైన వస్తువులతో ఒక కిట్టు రూపంలో ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. న ప్రభుత్వ పాఠశాలలో ఇప్పుడు అందిస్తున్న పథకంతో పాటు అల్పాహార పథకము ఉదయం పూట మధ్యాహ్నం సన్నబియ్యంతో భోజనము సాయంత్రం స్నాక్స్ రూపంలో అందిస్తుందని అన్నారు. దీనితోపాటు వారానికి మూడు రోజులు రాగి జావా కోడిగుట్టను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు. ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు గుగులోతు తేజ నాయక్. సక్రు నాయక్ . వినాయక్ అంగన్వాడి టీచర్ అనంతలక్ష్మి శ్రీ ఆశా వర్కర్లు మహిళలు పిల్లల తల్లిదండ్రులు యువకులు పాల్గొన్నారు.



## రెండు సార్లు ఫోటో పద్ధతిని రద్దు చేయాలి

### ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి.

### పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పని కల్పించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి

### పొన్నం వెంకటేశ్వరరావు

*వైరా టౌన్ ఏప్రిల్ 8 (ప్రభాతవార్త)*

పని ప్రదేశంలో రెండు సార్లు ఫోటో తీసే పద్ధతిని రద్దు చేయాలని, ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పని కల్పించాలి వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వైరా డివిజన్ కమిటీ సమావేశం స్థానిక బోడెపూడి వెంకటేశ్వరరావు భవనంలో తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యూపీఏ వన్ ప్రభుత్వంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2026 పోరాడి సాధించుకున్నామని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే పద్ధతుల్లో బడ్జెట్లో నిధులు తగ్గించడంతో పాటు కొలతలు పద్ధతి, రెండు పూటలా పని ప్రదేశంలో ఫోటో దించే విధానం అమలు చేస్తూ పేదలని ఉపాధికి దూరం చేసే ప్రయత్నం కొనసాగిస్తుందని, చివరికి ఉపాధి హామీ చట్టం పేరునే మార్చి విబిజీ రాంజీ స్కీం తీసుకువచ్చిందని విమర్శించారు. రెండుసార్లు ఫోటో పద్ధతి రద్దు చేయాలని, ప్రతి ఒక్కరికి 200 పని దినాలు కల్పించి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ 600 చెల్లించాలని, ఉపాధి కార్మికులకు రావలసిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు నెలకి రూ 2500, భూమిలేని పేదలకు ఏడాది రూ 12000, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రూ 500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటి ఊసే మర్చిపోయారని విమర్శించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణ చేయటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన అన్నారు. కేరళ రాష్ట్రం తరహాలో చౌక దుకాణాల ద్వారా ప్రజలకు బియ్యంతో పాటు అన్ని రకాల వస్తువులు, మెరుగైన ఉచిత విద్య, వైద్యం సౌకర్యాలు మన రాష్ట్రంలో కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ పథకాలు అమలుకై రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన, పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావు, డివిజన్ కార్యదర్శి కొండబోయిన నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, తూము సుధాకర్, యనమనగండ్ల రవి, ఇటికల లెనిన్, ఏలూరి రామచంద్రయ్య, చింతపల్లి ప్రసాద్, బాలమల యోహాన్, చల్ల మల్లమ్మ, ఎస్.కె రహీన బేగం, కుమారి, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## దాచాపురం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*వైరా టౌన్ ఏప్రిల్ 8 (ప్రభాతవార్త)*

వైరా మండలం లోని దాచాపురం గ్రామం లో రబీ సీజన్ లో పండిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సాయంత్రం ప్రారంభించారు.గత 15 రోజులుగా రైతులు ధాన్యాన్ని ప్రవేట్ వ్యాపారులకు విక్రయించుకుంటున్నట్లు తెలిపారు. దాచాపురం, గరికపాడు రైతులు లిఫ్ట్ ఇరిగేషన్ కింద సాగుచేసిన వరి వైరా ప్రాజెక్ట్ ఆయకట్టు భూముల కంటే 20 రోజులు ముందుగా కోతలు జరిగి ముందుగానే విక్రయించుకుంటారు. అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించ లేదు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో మంజూరైన కొనుగోలు కేంద్రాన్ని బుధవారం. ప్రారంభించారు. గరికపాడు పి ఏ సి ఎస్ ఆద్వర్యం లో ప్రారంభమైన కొనుగోలు కేంద్రం లో ధాన్యాన్ని విక్రయించి సన్న వడ్ల బోనస్ కూడా పొందాలని ఎమ్మెల్యే రైతులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం తాసీల్దార్ సి హెచ్ సురేష్ బాబు,ఎంపిడిఓ సక్రియా, గ్రామ పంచాయతీ సర్పంచ్ గూడూరు వెంకట్రావమ్మ, నారపనేనిపల్లి సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డి,గరికపాడు సర్పంచ్ లక్కిరెడ్డి నాగలక్ష్మీ శ్రీ జిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి. గరికపాడు సొసైటీ సి ఈ ఓ అంజయ్య. సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## బర్లగూడెం నాయక్ తండాలో పైప్ లైన్ నిర్మాణ పనులకు శ్రీకారం

## సర్పంచ్ మాలోత్ కిషన్ నాయక్

*కామేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం బర్లగూడెం పంచా యతీ పరిధిలోని నాయక్ తండాలో నూ తన పైప్ లైన్ నిర్మాణ పనులకు సర్పంచ్ మాలోత్ కిషన్



నాయక్ బుధవార శ్రీకారం చుట్టారు.వేసవికాలం దృష్ట్యా తండా వా సులకు తాగునీటిని సరఫరా చేసేందుకై పైప్లైన్ నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా సర్పంచ్ కిష న్ నాయక్ తెలిపారు.పంచాయతీ పరిధి లో అవసరమైన చోటా పైప్ లైన్ నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు.తొలుత త్రాగునీటి బావిలో నిర్వహిస్తున్న పనులను కూడా సర్పంచ్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రావిభాగం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీ ర్ బండి సతీష్ కుమార్,వర్క్ ఇన్స్పెక్టర్ అంజం రాజు, పంచాయతీ కార్యదర్శి అ జ్మీర రాంబాబు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొ న్నారు.

## కొమ్మినేపల్లి హైస్కూల్ కు బీరువాలను వితరణగా అందించిన మోహన్ నాయక్

*కామేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అబ్బా స్ పురం గ్రామానికి చెందిన పూర్వ విద్యా ర్థి, ఎన్ఆర్ఐ



ధరావత్ మోహన్ నాయక్ మూడు ఐరన్ బీరువాలను బుధవారం వితరణగా అందజేశారు.తాను చదువు కున్న పాఠశాలకు మోహన్ నాయక్ బీరు వాలు కొనుగోలు చేసి పాఠశాల హెచ్ఎం పి.జ్యోతి, ఉపాధ్యాయులకు అందజేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి మోహన్ నాయక్ దాతృత్వాన్ని వారు ప్రశంసించా రు.విద్యార్థులు విద్యారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తద్వారా భావి జీవితాన్ని బంగారుమ యం చేసుకోవాలని మోహన్ నాయక్ పిలుపునిచ్చారు.విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలిగి ఆదర్శవంతమైన జీవనాన్ని గడపాలని కోరారు.



## సింగరేణిలో జయంతి వేడుకలపై సమావేశం..

**సత్తుపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**

సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే , డా. బి.ఆర్. అంబేద్కర్ ల జయంతి వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం జరిగింది. ఈ మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జీఎం చర్చించారు. వేడుకల పర్యవేక్షణ కోసం సంబంధిత లైజన్ ఆఫీసర్లు , యూనియన్ ప్రతినిధులతో కూడిన ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏజీఎం (పర్సనల్) జీ.వి. మోహన్ రావు, ఎస్ఓ టు జీఎం బొల్లం శ్రీనివాస్,



ఏరియా ఇంజనీర్ కె. సోమశేఖర రావు, ఎస్ఈ (సివిల్) ఏ. రవి కుమార్, బీసీ లైజన్ ఆఫీసర్ బుడగం రామకృష్ణ, సంక్షేమ అధికారులు, ఎస్సీ/ఎస్టీ లైజన్ ఆఫీసర్లు, ఇతర అధికారులు యూనియన్ ప్రతినిధులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్ణయించారు.




## మాధారం ఎర్ర చెరువు గండి మరమ్మతులకు శ్రీకారం

**ములకలపల్లి, ఏప్రిల్ 08 ప్రభాతవార్త:**



మండలంలోని మాదారం గ్రామంలో ఎర్ర చెరువు గండి మరమ్మతు పనులను సర్పంచ్ గంపా సుజాత బుధవారం ప్రారంభించారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు చెరువు ఎడమ వైపు ఆనకట్టకు గండి పడటంతో నీరు నిల్వ లేక రైతులు నష్టపోయారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు సుమారు రూ.5 లక్షల వ్యయంతో ఆనకట్ట పునర్నిర్మాణ పనులను చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. రాబోయే వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేసి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ వెంకన్న, చనగాని వినోద్, గంపా సత్యం, కోయ్యాల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి: రవీంద్ర

**సత్తుపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

రాష్ట్రంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఏర్పాటు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి గ్రామంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు నాయకులకు నియోజకవర్గ ఇన్చార్జ్ డి రవీంద్ర పిలుపునిచ్చారు. సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో నియోజకవర్గ ఇంచార్జ్ దైద రవీంద్ర ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సూచనలతో నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్ల ముఖ్య సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఇంచార్జ్ రవీంద్ర మాట్లాడుతూ ముఖ్యంగా మళ్ళీ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకితీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యంగా బూత్ లెవెల్ ఏజెంట్లు, కౌన్సిలర్లు, వార్డ్ మెంబర్స్, కార్యకర్తలు,



నాయకులు పార్టీ కార్యక్రమాల్ని , ప్రభుత్వ పథకాలను ప్రజల కి అర్థమయ్యేలా అవగాహన కల్పించేటట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ తమ వంతు ప్రయత్నం చేయాలని రవీంద్ర దిశా నిర్దేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ పాషా , వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు , మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ , పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కౌన్సిలర్లు, సీనియర్నాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు అవగాహన కల్పించండి...

**- అధికారుల సమావేశంలో చైర్పర్సన్ రెహానా కమల్ పాషా**

**సత్తుపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**

ఇందిరమ్మ పాలనలో పేద వాడి సొంతింటి కల నెరవేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి మంజూరు చేసిన 3500 గృహాల్లో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీకి మంజూరి చేసిన 365 గృహాల్లో నిర్మాణాలు పూర్తి చేసుకున్న, పనులు నడుస్తున్న వాటిని వేగవంతంగా నిర్మాణాల పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా అధికారులకు సూచించారు. సత్తుపల్లి మున్సిపాలిటీలో బుధవారం ఏర్పాటు చేసిన అధికారుల సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి ఈనెల 20 నుంచి 26వ తేదీ వరకు మున్సిపాలిటీ



పరిధిలోని గృహప్రవేశానికి రెడీగా ఉన్నా, గృహ లబ్ధిదారులకు అవగాహన కల్పించాల్సిందిగా వార్డ్ అధికారులకు చైర్పర్సన్ సూచించారు. నిర్మాణాలు పూర్తి చేసుకున్న గృహ లబ్ధిదారులతో పాటు, నిర్మాణాలు జరుగుతున్న గృహాల లుసైతం పై తేదీ లోపల పూర్తి చేసే విధంగా అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని చైర్పర్సన్ రెహానా కమల పాష సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, మేనేజర్ ఎం శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ రవితేజ, వార్డ్ అధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

## ప్రజారోగ్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు

**- 108 వాహనాలపై ఆడిట్ అధికారి ఆకస్మిక నిఘా**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రాణదాతగా నిలుస్తున్న 108 అత్యవసర సేవలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా బూర్గంపహాడ్ లోప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జీవీకే గ్రీన్ హెల్త్ సర్వీస్ ఆడిట్ అధికారి కిషోర్, భద్రాచలం డివిజన్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ మనోహర్తో కలిసి బుధవారం స్థానిక 108 వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. లైఫ్ సేవింగ్ ఎక్విప్మెంట్ వాహనంలో ఆక్సిజన్ నిల్వలు, బీపీ, షుగర్ తనిఖీ పరికరాల పనితీరును స్వయంగా పరిశీలించారు. మందుల లభ్యత అత్యవసర సమయంలో వాడే మందుల గడువు, స్టాక్ రిజిస్టర్ను పరిశీలించి, ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. త్వరితగతిన స్పందన ఎమర్జెన్సీ కాల్ అందిన వెంటనే ఖిగోల్డెన్ అవర్ఖి లోపు బాధితుడిని ఆసుపత్రికి చేర్చడంలో పైలట్లు, ఈఎంటీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**- సిబ్బందికి హెచ్చరిక:**

వైద్య సేవల్లో ఎలాంటి సాంకేతిక లోపాలు ఉండకూడదని, వాహన నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఈఎంటీలు సుభద్ర, మరియు పైలట్ విజయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు. ఈ తనిఖీతో స్థానిక సిబ్బంది మరింత అప్రమత్తమయ్యారు. అత్యవసర సేవలు మెరుగుపడటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించండి...

**- కేంద్రాలు ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్..**

**సత్తుపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**





దళారీ వ్యవస్థ బారిన పడకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోకి ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు రైతులకు సూచించారు . సత్తుపల్లి మండలం లోని రామనగరం, రేజర్ల, గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో, ఏంసూరు మండలంలో ఏంసూరు, మర్లపాడు, భగినిపాడు, వెంకటాపురం, గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు మధ్య దళారుల బారినబడి అతి తక్కువ రేటుకు అమ్ముకొని ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ద్వారా కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి కింటాకు సన్న రకం ధాన్యం రూ 2389 రూపాయలు చొప్పున, కామన్ గ్రేడ్ (దొడ్డ రకం) కింటాకు రూ 2369 రూపాయలు చొప్పున ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించిందని ఆయన అన్నారు. కేంద్రాలకి ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, తాలు, చెత్త, మట్టి పెడ్డలు, రాళ్ల లేకుండా శుభ్రంగాచేసితీసుకురావాలని చైర్మన్ రైతులకుసూచించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో కొనసాగుతూ రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, సన్నాలకు బోనస్, సదుపాయం లాంటి అవకాశాలు కల్పిస్తుందని ఈ సందర్భంగా చైర్మన్ దోమ ఆనంద్ బాబు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పరెడ్డి,రామానగరం సర్పంచ్ వెంకటమ్మ, సర్పంచులు పక్రుద్దీన్, ఆంధ్రయ్య, గొర్ల సుబ్బారెడ్డి, పర్సా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పువ్వుకాయల సోమిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు వెల్ది జగన్మోహన్రావు, వైస్ సర్పంచ్ రాఘవరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ కూరపాటి నాని, మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు హాజరైన వారిలో ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కల్లూరు, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కొర్లగూడెం సొసైటీ ఆధ్వర్యంలో పేరువంచ గ్రామం లో బుధవారం కల్లూరు మండల తహశీల్దార్ బ్రహ్మేశ్వర రావు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బాగం నీరజా ప్రభాకర్ చౌదరి, స్థానిక సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలి

*నేలకొండపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*
మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని నేలకొండపల్లి మండల తహసీల్దార్ జీ.రాంప్రసాద్ వెల్లడించారు. బుధవారం మోటాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన



మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను ఆయన సందర్శించారు. మొక్కజొన్న కొనుగోళ్ల గురించి నిర్వహాకులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాంప్రసాద్ మాట్లాడుతూ రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కేంద్రంను వినియోగించుకోవాలని చెప్పారు. ఎండ తీవ్రత వలన రైతులకు నీడ సౌకర్యం కల్పించాలని ఆయన ఆదేశించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా వారికి అవగాహాన కల్పించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మోటాపురం గ్రామ సర్పంచ్ ఏలూరి రామారావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ అల్లం రవికుమార్, మోటాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సీఈవో వాసంశెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*నేలకొండపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*
గ్రామాలలో నెలకొన్న రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పలువురు గ్రామ పంచాయతీ సర్పంచ్ లు కోరారు. నేలకొండపల్లి మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన జీ.రాంప్రసాద్ ను



బుధవారం మండలం లోని వివిధ గ్రామాల పంచాయతీ సర్పంచ్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ రాంప్రసాద్ కు గ్రామ సర్పంచ్ లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం, ఆయా గ్రామాలలో నెలకొన్న రెవిన్యూ సమస్యల గురించి వివరించారు. వాటి పరిష్కారం కొరకు వెంటనే చోరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజారాంపేట గ్రామ సర్పంచ్ రాయపూడి రామారావు, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, పైనంపల్లి గ్రామ సర్పంచ్ కుక్కల నరేష్, రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ దుడ్డెల పవన్ కుమార్, అనాసాగరం గ్రామ సర్పంచ్ బొడ్డు రాంబాబు, మండల కాంగ్రెస్ నాయకులు గరిడేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకులను లేకుండా చేయాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటు

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పాలేరు డివిజన్ నాయుకులు పగిడికత్తుల రామదాస్ ధ్వజం

*నేలకొండపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*
ప్రశ్నించే గొంతుకులను లేకుండా చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పాలేరు డివిజన్ నాయుకులు పగిడికత్తుల రామదాస్ తీవ్రంగా ధ్వజమెత్తారు.కేంద్ర ప్రభుత్వ తప్పుడు విధానాలను వ్యతిరేకించాలని ఆయన పిలుపు నిచ్చారు.సిపిఐ ఎంఎల్ ప్రజాపందా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పై దేశద్రోహ కేసు విచారణకు రమ్మని ఎన్ఐఎ పిలవడం హేయమైన చర్య అని ఆయన అన్నారు. బుధవారం నేలకొండపల్లి నందు జరిగిన విలేకరుల సమావేశంలో పగిడికత్తుల రామదాస్మాట్లాడుతూ, దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలును అణచివేసేందుకు రహస్య ఏజెండాను అమలు చేస్తుందని ఆయన విమర్శించారు. దేశంలో బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వాళ్ళని జైల్లో పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దేశంలో ప్రశ్నించే గొంతుకులను లేకుండా చేయటం అందుకు బిజెపి ప్రభుత్వం తన జేబు సంస్థ అయిన ఎన్ఐఎ వంటి సంస్థలను ఉపయోగించుకుంటుందని ఆయన ఆరోపించారు. ఇది ప్రజాస్వామిక దేశమేనా అనే అనుమానం కలుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇటువంటి పద్ధతిని మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజాపందా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పై మోపిన కేసు విచారణకు రమ్మనే, తప్పుడు నోటీసులను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పాలేరు డివిజన్ నాయుకులు చిర్రాబ్నిక్ష, పగిడికత్తుల నాగేశ్వరరావు, పగిడికత్తుల వెంకటేశ్వర్లు, దామల రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించాడని యడవల్లి శ్రీకాంత్ పై ఫిర్యాదు

*కూసుమంచి, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త ) :*
కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామానికి యడవల్లి శ్రీకాంత్ అనే వ్యక్తి తనను కులం పేరుతో దూషించాడని గోపె వినయ్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్ లో బుధవారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు.పాలేరుకి సంబందించిన రంగస్థలం వాట్సాప్ గ్రూప్ వేదికగా గ్రామంలో జరుగుతున్న అవినీతి పై ప్రశ్నించినందుకు యడవల్లి శ్రీకాంత్ తనకు సంబంధం లేకున్నా సరే అప్పటికప్పుడు రంగస్థలం గ్రూప్ లో చేరి గుమ్మడికాయల దొంగ వలే స్పందించాడని వినయ్ కుమార్ తెలియజేశారు.వారి ఇళ్ల తాలుకు ధృవ పత్రాలను వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేసి నేనెవరికి డబ్బులు ఇవ్వలేదని భుజాలు తడుముకున్నాడన్నారు.అంతటితో ఆగకుండా పాల ప్యాకెట్ కోసం వెళ్తున్న తనను అడ్డగించి కులం పేరు ప్రస్తావిస్తూ అసభ్యకరంగా దూషించాడని వాపోయారు. న్యాయం కోసం ఎస్సై ను నేరుగా కలిసి ఫిర్యాదు ఇచ్చినట్లుగా వినయ్ కుమార్ తెలిపారు. ఈ విషయం పై ఎస్సై నాగరాజు ను వివరణ కోరగా ఫిర్యాదు ఇచ్చిన మాట వాస్తవమేనని తెలిపారు.

# ఆట వస్తువులు పంపిణీ

*గూడూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*
మండలంలోని పొనుగోడు గ్రామ యువకులకు పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ వినయ్ కుమార్, ఎస్సై గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు గ్రామ యువకులకు ఈ ఆట వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని, క్రీడల వల్ల యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండటమే కాకుండా వారి మధ్య స్నేహభావం పెంపొందుతుందని, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.




# సవరించిన నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు పూర్తి చేయాలి

## గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి

*కారేపల్లి ఏప్రిల్ 8 ప్రభాత వార్త*
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేయాలని ప్రభుత్వం సవరించిన నిబంధనలకు అనుగుణంగా ఉండాలని రావోజీ తండా



గ్రామ సర్పంచ్ బాలు నాయక్ పంచాయతీ కార్యదర్శి కే అనిల్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని రావోజి తండా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వారు పలు సూచనలు గ్రామపంచాయతీలో ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇల్లు మంజూరై, స్లాబ్ పూర్తి చేసుకున్న, లబ్ధిదారుల గృహమునకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం నుండి నూతన నిబంధనలు వచ్చాయని నిబంధనలు, ప్రకారం లబ్ధిదారులకు తలుపులు కిటికీలు అమర్చిన లబ్ధిదారులకు పూర్తి బిల్లు చెల్లించడం జరుగుతుందని, పేర్కొన్నారు. అదేవిధంగా లబ్ధిదారులు నిర్మాణం పూర్తి చేసుకున్న ఇంటికి బయట వైపు ప్లాస్టింగు వైట్ కలర్ వేయవలసి ఉంటుందన్నారు. ఇకపోతే ఇంటి ప్రధాన ద్వారం తలుపులు అమర్చాల్సి ఉంటుందన్నారు. ఒక రెండు రోజుల్లో లబ్ధిదారులు పూర్తి చేయాలి అని ఇంటింటికి తిరిగి చెబుతున్నట్లు పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మౌలిక సదుపాయాలు

## విద్యార్థులకు త్వరలో 21 రకాల వస్తువుల కిట్

## ఎంఈఓ జయరాజ్ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

*కారేపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త*
నేడు కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు 21 రకాల వస్తువులతో కిట్ అందజేయనున్నదని మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ అన్నారు. సింగరేణి మండలం విశ్వనాథపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భూక్య రాంకోటి రాథోడ్ గ అధ్యక్షతన ఐదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం



నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓవిద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ నాణ్యమైన విద్య బోధన ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు ఇబ్బందిగా కలగకుండా చూస్తుందన్నారు., గ్రామంలో ఉన్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేరే విధంగా గ్రామ సర్పంచ్, పాఠశాల చైర్మన్ తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు అల్పాహారాన్ని ప్రభుత్వంఅందజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నాగలక్ష్మి మ్మ విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఇస్లావత్ రాజు.. , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శారద విశ్వనాథపల్లి హెచ్ఎం పద్మ టి జి టి టీ ఎఫ్సింగరేణి మండల అధ్యక్షులు అజ్మీరా వీరు నాయక ఉపాధ్యాయులు బాసు, బాబు, నాగయ్య, రవి, లక్షి మ్మ, కమలఎమ్మార్సీ సిబ్బంది లావుడ్యా లక్ష్మణ్, సి ఆర్ పి పరమేష్, కిషోర్. పాల్గొన్నారు.

# సురక్షిత మాతృత్వ దినోత్సవం నిర్వహణ

## -గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం.!

## ప్రకృతి వైద్యులు డాక్టర్ గుంతేటి కనకలక్ష్మి.

*తిరుమలాయపాలెం ఏప్రిల్ 8 (ప్రభాత వార్త)*
తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో గురువారం 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సురక్షి త మాతృత్వ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రకృతి వైద్యశాల వైద్యురాలు డాక్టర్ పి. కనకలక్ష్మి మ్మ ఆరోగ్యం, తల్లి-పిల్లల సంరక్షణ, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రసవానంతరం పాటించాల్సిన నియమాలపై అవగాహన కల్పించారు. గర్భిణీలు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, పౌష్టికాహారం తీసుకోవడం, రక్తహీనత రాకుండా జాగ్రత్తలు పాటించడం, శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడం, గర్భధారణ కాలంలో అధిక శ్రమ చేయకూడదని సూచించారు. అలాగే పిల్లలకు పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం, బాలింతలు తగిన విశ్రాంతి తీసుకోవడం, పోషకాహారం తీసుకోవడం వల్ల తల్లి-శిశువు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని, ఆరోగ్య సమస్యలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. తల్లి, శిశువు ఆరోగ్య పరిరక్షణ ప్రతి కుటుంబ బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం ఎ. నాగలక్షి మ్మ, ఆరోగ్య విద్యాధికారి ప్రేమలత, ఆయుష్ ఔషధ నిర్వాహకుడు పి. నరేష్, గ్రామ ఆరోగ్య అధికారి బి. వెంకటరాజు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు పాల్గొన్నారు.



# సురక్షిత మాతృత్వమే సమాజ అభివృద్ధికి పునాది

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మాతాశిశు ఆరోగ్యం మెరుగుదలపై దృష్టి పెట్టాలి**

**మాతృ మరణాలు,శిశు మరణాలను సున్నాకి చేరేలా కృషి చేయాలి**

**సురక్షిత మాతృత్వ దినోత్సవం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**ఖమ్మం వైద్య విభాగం,ఏప్రిల్ 8(ప్రభాతవార్త)**

ఆరోగ్యకరమైన తల్లి తోనే ఆరోగ్యవంతమైన కుటుంబం, బలమైన సమాజానికి పునాది అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాలలో మూడో రోజు సందర్భంగా జిల్లా స్థాయి సురక్షిత మాతృత్వ దినోత్సవం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. తల్లి ఆరోగ్యం అనేది ఒక కుటుంబానికే కాకుండా మొత్తం సమాజ ఆరోగ్య స్థితిని ప్రతిబింబించే కీలక సూచిక అని అన్నారు. తల్లి ఆరోగ్యం మెరుగుపడితేనే శిశువుల ఆరోగ్యం, కుటుంబ స్థిరత్వం, సమాజ అభివృద్ధి సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. మాతాశిశు మరణాల తగ్గింపులో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి మంచి ఫలితాలు సాధించినప్పటికీ, ఇంకా మరింత మెరుగుదల అవసరమని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో మాతాశిశు ఆరోగ్య సేవలను బలోపేతం చేయడంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని అన్నారు. హైరిస్క్ గర్భిణీలను తొందరగా గుర్తించడం, సమయానికి సరైన వైద్య సేవలు అందించడం ద్వారా మాతృ మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి గర్భిణీని తొలి దశలోనే నమోదు చేయడం, క్రమం తప్పకుండా గర్భధారణ పరీక్షలు నిర్వహించడం, హీమోగ్లోబిన్, రక్తపోటు పరీక్షలు, అవసరమైన పోషకాహార సూచనలు ఇవ్వడం, ఐరన్ మరియు ఫోలిక్ ఆమ్ల మాత్రలు సమయానికి అందించడం తప్పనిసరి అని సూచించారు. రక్తహీనత, రక్తపోటు, గర్భకాల మధుమేహం వంటి సమస్యలను సబ్ సెంటర్, పీహెచ్‌సీ, సీహెచ్‌సీ స్థాయిలలో సమర్థంగా గుర్తించి చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో తల్లిశిశు సేవలను విస్తరించి సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గర్భధారణ ప్రారంభ దశ నుంచి ప్రసవానంతర కాలం వరకు నిరంతర వైద్య సేవలు అందించడం అత్యంత కీలకమని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం, శిశు పోషణ, కుటుంబ నియంత్రణపై అవగాహన పెంపొందించడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచవచ్చని తెలిపారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంపై చైతన్యం కలిగి ఉండాలని, ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని విశ్వసించి వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గర్భిణీ సురక్షిత ప్రసవం పొందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ ఏడాది చివరి నాటికి మాతృ మరణాలు, శిశు మరణాలను సున్నాకి చేరేలా కృషి చేయాలని వైద్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. హై రిస్క్ కేసులను ముందుగానే గుర్తించి, క్రమం తప్పకుండా ఫాలో అప్ చేస్తూ సమన్వయంతో పనిచేస్తే లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, అడిషనల్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. బి. చందు నాయక్, డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. వేణు మాధవ రావు, ప్రోగ్రాం అధికారిణి డా. బిందు శ్రీ, గైనకాలజిస్ట్ డా. యామిని, సైకియాట్రిస్ట్ ఎం.డి. డా. సోహైల్, డా. చేతన్, పిల్లల వైద్యుడు, డా. షమా ఫిర్దౌస్, ఎం.డి. మెడిసిన్, డెమో సుబ్రమణ్యం, హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్, ఖాదర్ బీ, దుర్గ, ఎన్.హెచ్.ఎం. డి.పి.ఎం. తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్**

**ఖమ్మం ఏప్రిల్ 8, ప్రభాత వార్త**



ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మోగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసు కున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. తనిఖీ రిజిస్టర్లలో కలెక్టర్ సంతకం చేశారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

## బడిబాటతో విద్యార్థుల నమోదు పెంపు

**మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్ పాష...**

**సత్తుపల్లి ఏప్రిల్ 8 ప్రభాత వార్త**



ప్రధానమంత్రి శ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సత్తుపల్లిలో జయ శంకర్ బడిబాట కార్యక్రమాన్ని బుధ వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులకు విద్య ప్రాధా న్యత గురించి వివరించారు. దీని ద్వారా విద్యార్థుల నమోదు, హాజరు శాతం పెంపు, అలాగే పాఠశాలల అభివృద్ధికి అవసరమైన చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ రెహనా కమల్ పాషా మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యను వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి పిల్లవాడు పాఠశాలకు హాజరు కావడం అత్యంత అవసరమని ఆమె పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి ఎన్. రాజేశ్వరరావు మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల నమోదు పెంపు, డ్రాప్‌ఔట్‌లనివారణ, నాణ్యమైన విద్య అందించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఆర్. శైలకుమారి మాట్లాడుతూ ఈ పాఠశాలలో అత్యధిక అడ్మిషన్స్ ఇచ్చి నాణ్యమైన విద్యనుపొందాలనితల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ప్రముఖులు కమల్ పాషా, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు ఉమా, రాణి కుమారి, సరిత మాజిద్, వెంకటలక్ష్మి, అంగన్వాడీ టీచర్ కృష్ణకుమారి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## వేసవికాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలి

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**

ఎండాకాలంలో ట్రాఫిక్ విధులను నిర్వర్తించే ట్రాఫిక్ సిబ్బంది ఎండ వేడిమి నుండి సరైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి ఎస్పీ రోహిత్ రాజు సమ్మర్ కిట్లను పంపిణీ చేశారు. ఒక రౌండ్ టోపీ, కళ్ళజోడు, ఒక వాటర్ బాటిల్, 30 ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 60 మాస్క్‌లు కలిగిన కిట్లను ఎస్పీ అందజేశారు. ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది ప్రతి ఒక్కరి పనితీరు గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకు న్నారు. ట్రాఫిక్ రూల్స్ పై నిత్యం ప్రజలకు అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకై భాధ్యతగా విధులు నిర్వరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి ప్రధాన ఆసుపత్రి వైద్య సేవలు అమోఘం

**కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి**

**పీడియాట్రిక్, మెటర్నిటీ వార్డుల నిర్వహణపై హర్షం వ్యక్తం బృందం**

**రుద్రంపూర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, కమిషన్ సభ్యులు నేడు సింగరేణి ప్రధాన ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలోని పీడియాట్రిక్ (చిన్నారుల), మెటర్నిటీ (ప్రసూతి) వార్డులను కమిషన్ బృందం క్షుణ్ణంగా తనిఖీ చేసింది. అక్కడి వైద్య ప్రమాణాలు, మెరుగైన వసతులు, ఆసుపత్రి నిర్వహణ తీరు పట్ల చైర్మన్ పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రిలోని వార్డులు అత్యంత పరిశుభ్రంగా ఉండటం, కార్పొరేట్ ఆసుపత్రులకు సమానంగా వైద్య పరికరాలు అందుబాటులో ఉండటాన్ని కమిషన్ అభినందించింది. పీడియాట్రిక్ వార్డులో చిన్నారులకు అందుతున్న ప్రత్యేక చికిత్సలను, నియోనేటల్ కేర్ యూనిట్‌ను పరిశీలించిన చైర్మన్, వైద్యులు, సిబ్బంది చూపిస్తున్న శ్రద్ధను ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. ప్రసూతి వార్డులోని బాలింతలతో చైర్మన్, సభ్యులు ముఖాముఖి మాట్లాడారు. డాక్టర్ల పర్యవేక్షణ, ఉచిత మందుల పంపిణీ, ఆసుపత్రి సిబ్బంది అందిస్తున్న సేవలు చాలా బాగున్నాయని రోగులు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... "సింగరేణి ప్రధాన ఆసుపత్రిని సందర్శించడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఇక్కడ చిన్నారుల ఆరోగ్యానికి, రక్షణకు పెద్దపీట వేయడం అభినందనీయం. ముఖ్యంగా మెటర్నిటీ, పీడియాట్రిక్ వార్డుల నిర్వహణ అత్యున్నత ప్రమాణాలతో ఉంది. సింగరేణి యాజమాన్యం, వైద్య బృందం తమ బాధ్యతను అంకితభావంతో నెరవేరుస్తున్నారు. ఇలాంటి మెరుగైన సేవలే భవిష్యత్తులో కూడా కొనసాగాలని ఆశిస్తున్నాను" అని చైర్మన్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్, ఏసీఎంఓ ఉష, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ అవినాష్, సైకియాట్రిస్ట్ విశ్వమేది, పెడియాట్రిసియన్ అజయ్ భోంస్లే, హెల్త్ ఆఫీసర్ లలిత, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.